
# నిరీక్షణా ప్రతిబింబాలు

## నాయకులకు మార్గదర్శి



కాన్‌టెంపరీ ఇంగ్లీష్ వర్షన్ నుండి ఈ వచనములు సంగ్రహింపబడినవి. కాపీరైట్ 1991, 1992, 1995 అమెరికా బైబిల్ సొసైటీ వారి అనుమతితో తీసుకొనబడినది.

న్యూ అమెరికా స్టాండెడ్ బైబిల్ నుండి ఈ వచనములు తీసుకొనబడినవి. కాపీరైట్ 1960, 62, 63, 68, 71, 72,73,75,77,95 లాక్‌మన్ ఫౌండేషన్ వారి అనుమతితో తీసుకొనబడినది.


ద హోలిబైబిల్ ఇంటర్నేషనల్ వర్షన్ నుండి వచనములను కూర్పు చేయటం జరిగినది. 1973,78,84 ఇంటర్నేషనల్ సొసైటీ వారి చేత కాపీ రైట్ పొందినది. జోడన్ పబ్లికేషన్ హౌస్ వారికి అన్ని హక్కులు చెందియున్నవి. 'NIV' మరియు 'న్యూ ఇంటర్నేషనల్ వర్షన్' ట్రేడ్ మార్క్ యునైటేడ్ స్టేట్ పెటెంట్ మరియు ట్రేడ్ మార్క్ ఆఫీస్ చేత రిజిష్టర్ చేయబడినది.

**ఇంటర్నేషనల్ బైబిల్ సొసైటీ**
**1820. జెట్ స్ట్రీమ్ డ్రైవ్**
**కోల్‌రెండ్ స్ప్రింగ్స్, క్లోరెడ 80921, అమెరికా**
**ఫోన్స్ : 719-488-9200**

# నిరీక్షణ ప్రతిబింబాలు

## నాయకులకు సహకారి

## విషయ సూచిక





| | | | |
|---|---|---|---|
| పరిచయము | | చిన్న గ్రూపులను నడుపుటకు మార్గదర్శి | |
| 1వ పాఠము | రేవుకా | విడువక మనలను ప్రేమించు యేసు | .... 7 |
| 2వ పాఠము | వ్యభిచారిణి | కరుణతో మనలను క్షమించు యేసు | .... 9 |
| 3వ పాఠము | మగ్దలేని మరియ | శక్తిమంతుడైన మన విమోచకుడు యేసు. | ... 12 |
| 4వ పాఠము | విధవరాలు | కరుణగల మన పోషకుడు యేసు | .... 14 |
| 5వ పాఠము | రక్తస్రావ స్త్రీ స్వస్థపడుట | పరిపూర్ణ మన విమోచకుడు యేసు | .... 17 |
| 6వ పాఠము | బావి దగ్గర స్త్రీ | సంధిచేయువాడు మన యేసు | .... 20 |
| 7వ పాఠము | యేసు యొక్క తల్లి మరియ | జీవించుటకు శక్తినిచ్చు మన యేసు | .... 23 |
| 8వ పాఠము | వేదుక | మన వేదుక యేసు | .... 26 |
| అనుబంధము | | చిన్నగ్రూపులను నడుపుటకు చిట్కాలు | .... 28 |

# పరిచయము
# చిన్న గ్రూపులను నడుపుటకు మార్గదర్శి

**నాయకునికి సూచన :**

ఈ పఠనము చేయుటకు మీరు వచ్చినందుకు వందనములు/కృతజ్ఞతలు. ఒక గ్రూపును నడిపించుటకు మరియు సౌకర్యముగా ఉండుటకు మీరు ఇష్టము చూపిన విధానము బట్టి అభినందిస్తూ ఆనందపడుచున్నాము. ఆయన మిమ్మును ఉపయోగించు కొనునట్లు ఆయనను నమ్మి సేవించుటకు మీ హృదయమును దేవుడు ఘనపరచును గాక!

మీ పక్షంగా ప్రభువు తనకుతానుగానే తండ్రికి ప్రార్ధనచేసి యున్నారనే విషయం దయచేసి తెలిసికొనగలరు.

*"అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఉచ్చరింపశక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మ యొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్త ప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తేయేసే; అంతేకాదు, మృతులలో నుండి లేచిన వాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే"* (రోమా 8:26-27, 34).

డా॥ బిల్ బ్రిటన్‌గారు క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రైస్ట్ కొరకు చెప్పు ఒక నిర్వచనము "పరిశుద్ధాత్మ శక్తితో క్రీస్తును ప్రకటించుటను ప్రారంభించి ఫలితములను దేవునికి అప్పగించుటమైయున్నది. ఈ అభ్యాసము విశ్వాసులకు అవిశ్వాసులకు ఇద్దరికి సహాయము పడే విధముగా వారి విశ్వాస యాత్రలో సువార్తీకరణ కొరకు సహజ సిద్ధముగా తీసుకొనే విధంగా రూపొందించబడినది. అభివృద్ధి నీ పైన ఆధారపడదు. నీవు నడిపించుటకు పూర్తిగా పరిశుద్ధాత్మపై ఆధారపడి, ప్రజల జీవితాలతో దేవుడు తన ఆశ్చర్యకరమైన కార్యమును చేయనియ్యవలెను. ఏ కార్యము జరుగకపోయినప్పటికి నీవు మాత్రము నిరుత్సాహపడవద్దు. నీ యొక్క నమ్మకముతో ఆయన సేవించి, వెంబడించుటలో ఆయన మహిమ పరచబడునట్లు ఆయనను నమ్మి పనిచేయుము.

*"నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే; కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనేగాని, నాటువానిలోనైనను ఏమియు లేదు. నాటువాడును నీళ్లు పోయువాడను ఒక్కటే ప్రతి వాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును"* (1 కొరింథీ 3:6-8).

ఒక పరిమితి చెందిన ఒక బృందము యొక్క నాయకునిగా లేక అప్పుడే ప్రారంభించబడినది కావచ్చు, ఈ నాయకుల సహకారి ఈ అభ్యాసము ద్వారా సులభముగా వెళ్ళుటకు రూపొందిచబడినది. ఇవన్నియు సలహాలుగా మాత్రమే ఇవ్వబడిన మార్గదర్శకాలు, బృందము యొక్క అవకాశముతో మీకు సరియగు రీతిలో మార్చుకొనవచ్చును. మరల చాల అతి ప్రాముఖ్యమైన విషయం ఏమనగా పరిశుద్ధాత్మ మీకు మార్గము చూపును.

*"అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును"* (యోహాను 16:13).

కావున కొంచెము సమయం తీసుకొని ప్రార్ధించు కొందును

## నీవు ప్రారంభించకు ముందు :

**1. ప్రార్ధన :**

తరగతి నిమిత్తము మరియు వచ్చు స్త్రీలందరి కొరకు కొద్దిసేపు ప్రార్ధన చేయుము. ప్రతి ఒక్క స్త్రీ యొక్క జీవితములో మరియు మీలోను ప్రభువు అద్భుతరీతిగా 8 వారములు ఉండునట్లు అడుగుము.

**2. పరికరములను పూర్తిగా అలవరచుకొనును.**

ప్రతి తరగతికి ముందు కొంచెం సమయం తీసుకొని పఠనములు బైబిల్ భాగములను చదువుము. ప్రతి పఠనమునకు సంబంధించిన క్లిప్పను గమనించుము. లేక అవసరం అయితేమరల సినిమాను చూడుము.

**3. వ్యక్తి గతంగా మలచుకొనుట**

బృందములోని ప్రతి స్త్రీ వ్యక్తిగతముగా నీవు పరిచయము చేసుకొనుట మరియు వారిని కలవడానికి ఎదురు చూస్తున్నానని (లేక) మీ గూర్చి ఎక్కువ తెలుసుకోవడం జరుగవలెను.మంచి ఆహ్వానాన్ని మరియు తెలుసుకోవాలనే ఆశక్తి కలిగిన నాయకుడు నిలువరించుట కష్టం.

**4. అవసరమైన పరికరములను కూర్చుకొనుము.**

పఠనము చేయవలసిన దానిని చదవిన తరువాత, ప్రతి తరగతి కావాలసిన పరికరముల పట్టిక వ్రాసుకొని వాటిని సమకూర్చుకోవాలి. (టి.వి. డి.వి.డి. ప్లేయర్, బ్యాడ్జ్, పెన్సిల్, తరగతి కొరకైన పుస్తకాలు, తినుబండారములు)

**5. పఠన సమయంలో ఒక సలహాదారున్ని చేర్చుకొనుము**

నీకు క్రొవ్వొత్తులు పఠన సమయములో నీకు సహకారిగా ఉండునట్లు ఒక సలహాదారుని ఈ సందర్భంలో అనుగ్రహించునట్లు దేవుని అడుగుము. బహుశా నడుపుటలో అనుభవము లేక గ్రూపునకు సహకారిగా లేక ఇతరులకు సలహాలు ఇచ్చునట్లు ఉన్నవారు మీ కొరకు బృందము కొరకు అతను/ఆమెను ప్రార్ధన చేయమనని చెప్పు. సలహాల కొరకు లేక నీ బృందము సభ్యుల యొక్క ప్రశ్నల సమాధానాలు నీకు తెలియని పక్షంలో వేరొక దగ్గరకు వెళ్ళుట విలువైనది కాదు. నీవు ఒక వేళ నడుపుటలో క్రొత్త అయితే అతన్ని నీవు ఈ పఠనమునకు ఆహ్వానించి నీతో కలసి గ్రూపును నడుపనివ్వాలి. తరగతి మార్చి మార్చి నడుపుటకు లేక అవసరమైనప్పుడు వారు సహకరించవలెనని తెలుసుకొని అనుకూల పరచుకొనుము.

**6. బృందంలో నుండి సహా నాయకుని తీసుకోవాలి.**

ఇది అంత అవసరం కానప్పటికీ, ఎప్పుడైన నీవు గ్రూపునకు అందుబాటులో లేనప్పుడు ఎవరైన ఒకరు మీ గ్రూపు నుండి వచ్చి నడుపుట మంచి ఆలోచన.

## ప్రతి పాఠము నందు :

ఈ క్రింద సూచించబడిన సమయ పరిధి మరియు పాఠము క్రమము. అవసరమైతే మరల మాట్లాడుకొనవచ్చు.

ప్రతి పాఠము నందు :

ఈ క్రింద సూచించబడిన సమయ పరిధ మరియు పాఠము క్రమము.

**1. నిన్ను గూర్చి తెలుసుకోనిమ్ము : 5-10 ని॥లు**

చిన్న గ్రూప్ సమావేశము యొక్క మొదటి ఐదు నిమిషాలు చాల ప్రాముఖ్యమైనవి (గ్రూపు యొక్క అభిప్రాయములను తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగుట ద్వారా ఒక మంచి నమ్మకమైన వాతావరణము ఏర్పడటానికి ఇది గొప్ప మార్గమై ఉన్నది. క్రింద ఇవ్వబడినవి వాక్యము ఇచ్చేకొన్ని ప్రశ్నలు బృంద సభ్యులను గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనుటకు సహాయపడి, ఒకరి గూర్చి ఒకరు పూర్తిగా అవగాహన కలిగి మరియు ఆశాజనకమైన వాతావరణాన్ని ఆహ్వానించేవిగా ఈ స్థలము ఉండును. మీ యొక్క స్వంత వాటితో సిద్ధపడే స్వేచ్ఛ కలదు.

- డబ్బే ప్రదానం కాని పక్షంలో, ఎక్కడ మీరు వేసవి సెలవులు గడుపుదురు?
- మీకు అత్యంత ఇష్టమైన పుస్తకము ఏది? దేని గూర్చి మీరు ఎక్కువ ఇష్టపడుదురు?
- మీరు ఒక వేళ ఏదైనజంతువైతే; మీరు ఏమిటి మరియు ఎందుకు?
- నా గురించి మీరు ఎక్కువగా తెలుసుకోవలెనకుంటున్నారా?
- నన్ను ఆపలేనిది ఏది లేనప్పుడు నేను చేయగలదేది?
- మీ ఇంట్లో మీకిష్టమైన గది ఏది? ఎందువలన?
- ఇంత వరకు నెరవేరని కల ఏదనగా....
- యేసుతో ముఖాముఖిగా నేను కూర్చుంటే, నేను దేన్ని గూర్చి మాట్లాడతాను?

**2. ప్రారంభ ప్రార్ధన - 1-2 ని॥లు**

(ఎ) నీవు ఒక నాయకునిగా గ్రూపును ఒక చిన్న ప్రార్ధనలో ప్రభువు మీ యొక్క సమయాన్ని ఆశీర్వదించమని అడగాలి.

**3. పంచుకకొనే సమయం - 15 ని॥లు**

(ఎ) గత వారంలోని ఏదైన ఆలోచనలను బృందంలోని మహిళలు పంచుకొనునట్లు అవకాశం ఇవ్వాలి.

(బి) చిన్న బృందపు చిట్కాలు : క్షేమమైన చక్కని వాతావరణమును సృష్టించడానికి ఇక్కడ కొన్ని ఆలోచనలు (చిన్న గ్రూపులను నడిపించుటకు కావలసిన సమాచారము పుస్తకము యొక్క అనుబంధము నందు చూడవలెను).

- మాదిరి కొరకు మరియు నీకు నీవుగా పంచుకోవడానికి సిద్ధంగా ఉండాలి. మీ గ్రూప్ మాదిరిగా నీవు చేయవలసి ఉంటుంది.
- ఇతరులు చెప్పు వాటిని చక్కగా వినాలి.
- మొదటి సమావేశములో చెప్పుటకుగాను జరుగుచున్న గ్రూపు యొక్క ప్రమణాలను నీవు పరిగణలోనికి తీసుకోవచ్చు (ఉదాహరణ : ఒకరినొకరు అడ్డుకోవడం, బృంధా సభ్యుల మధ్యలోనే నమ్మకమైన విషయాలు ఉండుట. సలహాలు ఇవ్వడానికి తొందరపడుట, ఇతర సంస్థలు లేక సంఘాలు గూర్చి వ్యతిరేకముగా మాట్లాడకుండుట).

• "నాకు తెలియదు" అని చెప్పుటకు భయపడవద్దు. ఒక వేళ నీకు తెలియని ప్రశ్నకు నీవు జవాబు చెప్పలేనపుడు నీవు ఎల్లప్పుడు వారిని తిరిగి కలిసికొనుము.

• మీ బృందంలో ఉన్న ప్రతి ఒక్కరిది వివిధ రకాలైన వ్యక్తిత్వములు కలిగి ఉందురు. ప్రతి ఒక్కరు పాల్గొనలన్నేదే ఉద్దేశ్యం. కొందరు నిశ్శబ్ధంగా, కొందరు పెత్తనం చేయాలనే వారు. నీవు గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరు సమానంగా మాట్లాడేలా సహాయపడాలి.

**4. మగ్దలేనాను చూపించాలి :**

పాఠమునకు సంబంధించిన సినిమా భాగములు అవమానముల నుండి విడుదల.

(పాఠము ప్రారంభించిన సమయములో చూపిన విధంగా డి.వి.డి.ని సరైన అధ్యాయముల భాగములో ఉంచాలి). అధ్యాయాలు బాగుగా ఉండి, నీవు ఒక వేళ సినిమా భాగములను సరిగా చూపించకపోతే మేము మీ కొరకు ఇచ్చిన బైబిలు వచనములను వారికి ఇవ్వండి.

**5. "తెలుసుకొ" అను భాగము యొక్క పఠనము సినిమా భాగమునకు సంబంధించినదిగా ఉండును. పాఠములో భాగముగా బైబిల్ కథలకు సంబంధించిన సమాచారమును ఇచ్చుటకు రూపొందించబడినది. (15-20 ని॥లు)**

**6. పఠనము యొక్క సమావేశము "జీవించు" భాగములోనిది. ఈ రోజులో మన జీవితాలకు ఎలా అన్వయించుకొన వలెనో అను ప్రశ్నలకు సంబంధించిన దీనిలో ఉన్నవి (20 ని॥లు).**

**7. "చెప్పుట" అను భాగము ప్రతి తరగతిలో (గ్రూపు వారంలోనే సవాలును గుర్తించి వాటిని చేయుటకు తీసుకొనే అన్వయము (5-10) ని॥లు.**

**8. ముగింపు ప్రార్ధన (5-10 ని॥లు).**

**(గ్రూపును బట్టి, ప్రతి మహిళ వారు వ్యక్తిగత ప్రార్ధన విన్నపాలు తీసుకొని ప్రార్ధించుటకు సమయం తీసుకొనుము).**

## పాఠము - 1

# మనలను విడువక ప్రేమించు యేసు

**మగ్దలేను సినిమా నుండి క్లిప్‌ను చూడండి :** అవమానముల నుండి విడుదల మగ్దలేనే సినిమా నుండి భాగాన్ని చూడండి. (పరిచయం 1-11 ని॥లు).

సినిమాలో రేవుక చెప్పుచున్నది :

మగ్దలేనే మరియ వలే ఈ సినిమాలో రేవుకా మరియు ఇతర స్త్రీలు ప్రతి స్త్రీకు చెప్పుటకు ఒక కథ కలదు. చెప్పుటమే మీకు ఒక కథ కలదు. మీ కథకు ప్రారంభము మధ్యస్థము, ముగింపు కలిగి యున్నారు. మన ప్రతి కథలోని విడువక ప్రేమించే వానికి దృష్ట్యామైన సాక్ష్యాన్ని నీ కధకు అర్థాన్ని, జీవాన్ని మరియు ఒక ఉద్దేశ్యముతో నిన్ను సృష్టించి ఉన్నాడు. రాబోవు కొన్ని వారములలో నీవు వచ్చి తెలుసుకొని చూసి రేవుకా క్రమముగా చేసినట్లు నీవు దేవుని కొరకు చేయుదువు. ఆయన నిన్ను చూస్తున్నాడు. ఆయనకు నీవు తెలియును.

**తెలుసుకొనుట :**

- మిమ్మును గూర్చి తెలుసుకొనుటకు.... మీ కధను క్లుప్తంగా ఈ క్రింది వాటతిని అనుసరించి చెప్పుము.
- నీ విశ్వాస యాత్రలో ఎక్కడ ఉన్నావు? (ఒక వేళ దేవుడు నిన్ను చూచినట్లయితే, ఆశ్చర్యపడతావా?
- నీవు మగ్దలేనే వలె యేసును చూచి ఆయనకు దగ్గరగా నడుచుకొనగలవా? లేక ఈ రెండింటి మధ్యలోనా?

**నీకు తెలుసా?**

లారీ క్రాబ్ గారి సందేశము ముడి చెప్పుబడినది.
"ద కోర్ టెర్రర్ ఆఫ్ ఉమెన్ ఈజ్ ఇన్‌విజ్‌బిలిటి" దీనికి నీవు ఏకీభవించుదువా? ఎందుకు? లేక ఎందుకు కాకూడదు.
ఏది ఏమైన, బైబిల్ గ్రంధంలో దేవుని ఒక పేరు ఎల్‌రోయ్ అనగా "దేవుడు చూచువాడు".

**జీవించు**

నీ యాత్రలో నీవెక్కడ ఉన్నావో విషయం కాదు. దేవునికి నీవు ప్రశస్తమైనవాడవు. ఆయన నిన్ను సృష్టించకమునుపే, ఆయన నిన్ను చూచెను ఎరిగియుండెను.

**దేవుడు నిన్ను చూచును : కీర్తన 139:13-18 బైబులు చెప్పుచున్నది.**

*"నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్నునిర్మించినవాడు నీవే. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యకరములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది. నేను రహస్యమందు పుట్టినవాడు భూమి యొక్క అగాధ స్థలములలో విచిత్రముగా నిర్మించబడిననాడు నాకు కలిగిన యెముకలును నీకు మరుగై యుండలేదు నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను. నియమింపబడిన దినములలో ఒకటైన కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంధములో లిఖితములాయెను. దేవా, నీ తలంపులు నాకెంత ప్రియమైనవి వాటి మొత్తమెంత గొప్పది వాటిని లెక్కించెద ననుకొంటినా అవి యిసుక కంటెను లెక్కకు ఎక్కువై యున్నవి నేను మేల్కొంటినా యింకను నీ యొద్దనే యుందును"* (కీర్తన 139:13-18).

- నీవు వీటిని వినినప్పుడు నీ హృదయములో ఏమి పుట్టుచున్నది?
- నమ్మడానికి కష్టంగా ఉన్నయా? ఎందుకు? లేక ఎందుకు కాదు?

*"ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్ననియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయన యందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను"* (కొలస్సీ 1:15-16).

- ఎవరు నిన్ను ప్రత్యేకముగా సృష్టించారు? ఏ ఉద్దేశ్యము కొరకు?
  - దేవుడు / యేసు
  - దేవుని మహిమపరచుటకు

నీ కొరకు ఎలాంటి గుర్తింపు కలిగి ఉన్నావు?

**దేవుడు నిన్ను ఎరుగును;**

*"యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొని యున్నావు, నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు యెహోవా, మాట నా నాలుకకు రాక మునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది. వెనుకను ముందును నీవు నన్ను ఆవరించియున్నావు నీ చేయి నా మీద ఉంచియున్నావు నీ చేయి నా మీద ఉంచియున్నావు ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు"* (కీర్తన 139:1–6).

- దేవుని గూర్చి ఈ భాగము ఏమి తెలియ చేయుచున్నది? (క్రింద వాటికి సంబంధించిన జవాబులు ఇవ్వబడినవి)
  - మన హృదయమును లోతుగా చూచుచున్నాడు.
  - మన గూర్చి పూర్తిగా ఆయనకు తెలియును.
  - మన ఆలోచనలు ఆయనకు తెలియును.
  - మనం చేయుచున్న ప్రతిది ఆయన తెలుసుకొనును, మనం ఎక్కడికి వెళ్ళినను, మనం చేస్తున్న ప్రతిది.
- ఎక్కువగా నీ యొక్క దృష్టి ఆయన వైపు ఎలా మారగలదు?

- దేవుడు నీ గురించి ఏమి అనుకుంటున్నారో ఈ భాగము ఏమి తెలియ చేయుచున్నది?
  - మన గూర్చి ఆయన ఎక్కువ శ్రద్ధ చూపుచున్నాడు.
  - ప్రతి చోట నుండి ఆయన మనలను కాపాడుచున్నాడు.
- అలా దేవుడు నిన్ను అనుకుంటున్నాడు అని ఎలా అనుభవించగలవు?

నిన్ను గూర్చి ప్రతి ఒక్కటి దేవుడు తెలుసుకొనుట ఎంత ఆశ్చర్యము ఎంత దీనత్వము (మంచిది, చెడ్డది మరియు పనికి మించినది) ఆయనకు నీకున్నదంతయు అవసరమై ఉన్నది. ఆయన నిన్ను విడువడు. నిన్ను ప్రేమించుచున్నాడు.

## దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు.

*"మరణమైనను, జీవమైనను, దేవదూతయైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవుననియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరమని రూఢిగా నమ్ముచున్నాను"* (రోమా 8:38–39).

<u>చెప్పుట :</u>

**సవాలు :** దేవునికి నీవు తెలియును లేక చూచును అని నీవు చాలా ఆశ్చర్యమైన రీతిలో రేవుకా ఉండవచ్చు. సినిమా చివరిలో దేవుడు తను ప్రేమించుచున్నాడని ఎరిగి నమ్మడానికి తీర్మానించుకొని యేసు నందు తన విశ్వాసాన్ని ఉంచి ఉన్నది. ఇది ఒక మాదిరి ప్రార్ధన అయినప్పటికి, ఈ క్రింది విధంగా, నిన్ను సృష్టించిన యేసు యందు నమ్మిక ఉంచుటకు నీవు కూడ తీర్మానించుకో, ఆయన నిన్ను చూచినను, ఆయనకు తెలియును, ఆయన నిన్ను ప్రేమించును. నీవు నీవు ఈ రోజు నుండి ఆయనను నమ్మి ఉన్నాను అని ఆయనతో చెప్పగలవా?

*"పరలోకమందును మీ తండ్రి, నీవు పరిశుద్ధుడవు, నీతిమంతుడవు, నన్ను ప్రేమించుచున్నందుకై వందనములు. నీకు వ్యతిరేకముగా పాపము చేశాను. నిందను, అపరాధము యొక్క శాపమును నాశనము చేయుటకు వాగ్దానము చేయబడిన మెసయ్యను, యేసు పంపినందుకై కృతజ్ఞతలు. నా స్థానములో ఆయన చనిపోయినందుకై కృతజ్ఞతలు. నా యొక్క సజీవుడైన రక్షకుని వెంబడించాలని ఆశపడుచున్నాను. నన్ను క్షమించి అంగీకరించినందుకై కృతజ్ఞతలు ఆమేన్"*

**లోతుగా వెళ్ళుట :** యేసు గురించిన సత్యాలను నమ్మడానికి ఇంతకు ముందే తీర్మానము చేసినట్లయితే,

లేక వాటి గూర్చి అనుమానంతో ఇంకను ఇబ్బందితోనే ఉంటాము. ఈ వారమంతయు పైన తెలిపిన వాక్యములను చదివి వ్రాసుకొని వాటిని బట్టినీవు ఒక తీర్మానానికి రమ్ము. దేవుడు ఎలా స్పందించారో వచ్చేవారు పంచుకొనుము.

## పాఠము - 2

# కృపతో క్షమించు యేసు

**మగ్దలేను సినిమా నుండి క్లిప్‌ను చూడండి :** అవమానముల నుండి విడుదల మగ్దలేనే సినిమా నుండి భాగాన్ని చూడండి. (12వ అధ్యాయము వ్యభిచారిణియైన స్త్రీ క్షమాపణ)

(నాయకునికి సూచన : ఈ తరగతి ముగింపు లోపల నీ గ్రూపునకు ఒక పేపర్, పెన్ను లేక పెన్సిల్‌ను అందించుము)

**తెలుసుకో :**

*"యేసు ఒలీవల కొండకు వెళ్లెను. తెల్లవారగానే యేసు తిరిగి దేవాలయములోనికి రాగా ప్రజలందరు ఆయన యొద్దకు వచ్చిరి గనుక ఆయన కూర్చుండి వారికి బోధించుచుండెను. శాస్త్రులను పరిసయ్యులను, వ్యభిచారమందు పట్టబడిన యొక స్త్రీని తోతడుకొనివచ్చి ఆమెను మధ్య నిలువబెట్టి బోధకుడా, యీ స్త్రీ వ్యభిచారము చేయుచుండగా పట్టబడెను; అట్టి వారిని రాళ్లు రువ్వి చంపవలెనని ధర్మశాస్త్రములో మోషే మన కాజ్ఞాపించెను గదా; అయినను నీవేమి చెప్పుచున్నావని ఆయన నడిగిరి. ఆయన మీద నేరము మోపవలెనని ఆయనను శోధించుచు ఈలాగున అడిగిరి".*

*"అయితే యేసు వంగి, నేలమీద వ్రేలితో ఏమో వ్రాయుచుండెను. వారాయనను పట్టు వదలక అడుగుచుండగా ఆయన తలయెత్తి చూచి మీలో పాపము లేనివాడు మొట్టమొదట ఆమె మీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి మరల వంగి నేలమీద వ్రాయుచుండెను"*

*"వారామాట విని, పెద్దవారు మొదలుకొని చిన్నవారి వరకు ఒకని వెంట ఒకడు బయటికి వెళ్లిరి; యేసు ఒక్కడే మిగిలెను; ఆ స్త్రీ మధ్యను నిలువబడియుండెను. యేసు తలయెత్తి చూచి – అమ్మా, వారెక్కడ ఉన్నారు. ఎవరును నీకు శిక్ష విధింపలేదా"? అని అడిగినప్పుడు*

*"ఆమె లేదు ప్రభువా" అనెను.*

*"అందుకు యేసు నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి ఒక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను"* (యోహాను 8:1–11) లో చెప్పబడెను.

**మీకు తెలుసా?**

| |
|---|
| **యేసు కాలములో వ్యభిచారము అనేది అతి పెద్ద నేరంగా ఇశ్రాయేలీయులు భావించేవారు.** *"పరుని భార్యతో వ్యభిచరించిన వానికి, అనగా తన పొరుగువాని భార్యతో వ్యభిచరించు వానికిని ఆ వ్యభిచారిణికిని మరణ శిక్ష విధింపవలెను; తమ శిక్షకు తామే కారకులు"* (లేవి 20:10). మతనాయకులకు తెలియును (మోషే ధర్మశాస్త్రమందలి భాగము) |

- ఈ స్త్రీ యొక్క పరిస్థితి ఏమిటి?
  - వ్యభిచార వృత్తిలో పట్టబడింది.
- ఆమె భాగస్వామి ఎక్కడ? ఎగతాళి చేసే వారికి ఈ విషయం ఏమి తెలియ చేయుచున్నది?
  - అక్కడలేడు. ఒక వేళ మత నాయకులు మోషే ధర్మశాస్త్రమును ఖచ్చితంగా పఠించినట్లయితే ఆ మనిషిని కూడ తప్పక నిలబెట్టేవారు.
- ఆమె ప్రత్యక్షంగా గ్రూపుచే పట్టబడి ప్రజల ఎదుటను తీసుకురాబడుటను బట్టి నీవు ఎలా ఆలోచించాలి? నీవు ఎలా భావించుచున్నావు?

అదే రీతిగా, ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మనము ఏదైన చేసినప్పుడు, ఎదుటి వ్యక్తులను అది బాధించును, లేక దేవుని కూడ అదే రీతిగా బాధపరచును. అలాంటి విషయమును ఆయన తీవ్రమైన పాపముగా చెప్పియున్నారు. పాపము మనలను స్వంత మార్గమునకు నడిపించి దేవుడు ఏమి చేయాలని అనుకుంటామో అది చేయక మన చేయాలని అనుకునేదిగా అది చేయునట్లు చేస్తుంది.

బైబిల్‌లో దేవుని హృదయము యొక్క నియమములను మనకు చూపిస్తుంది, ఎప్పుడైన ఆ నియమాలకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుచూ మన స్వంత ఆశలకు వెంబడించిన యెడల దేవుడు మన కొరకు ఇచ్చిన శ్రేష్టమైన దానిని కోల్పోయి, ఆయనను దు:ఖపరచెదము.

- యేసు ఈ స్త్రీని గూర్చి ఎలా ప్రతి స్పదించి ఆమె ఉన్న పరిస్థితిలో ఆమెకు సహాయపడినారు?
    - ఆమెను నిందించే వారితో మాట్లాడెను.
    - ఆమెకు వ్యతిరేకముగా నిందించెడి వారితో కూడ మాట్లాడెను.
- ఎందుకు యేసు ఆమె కొరకు చాలా ఎక్కువైన స్పందించినారు?
    - ఆయన ఒకే ఒక్కరు క్షమించుటకు శక్తిగల అధికారము గలవాడు.
- ఈ కథలో నీవు ఎవరితో ఎక్కువగా గుర్తించబడవలెనని అనుకుందువు?
    - స్త్రీ (నేరము భావము కలిగినవారు) గుంపు (తీర్పు తీర్చలనేవారు)? లేక యేసు (త్వరగా క్షమించవల్సినవారు) ఎందుకు?

**బైబిలులో 'పాపము'**
బైబిల్ యొక్క వాస్తవమైన గ్రీకు భాషలో విల్లు కాని గురి తప్పిన బాణంగా పాపము పేర్కొనబడింది.

క్షమించబడటానికి ఆ స్త్రీ చేసినది?

- ఏమియు లేదు

మతపరమైన వారి కంటే వ్యత్యమైనది, దేవునితో కలిగి ఉన్న సంబంధము అని ఇక్కడ తెలియచేయబడుచున్నది. నీవు ఏమి చేయాలని అనుకుంటావో ప్రేమించబడుట మరియు క్షమాపణ నొందుటకు అది చేయుట ద్వారా అంగీకరించబడతావు అని మతము చెప్పుచున్నది. యేసుక్రీస్తు ద్వారా దేవునితో సంబంధము కలిగి ఉండుట అనగా అర్ధము మనము ఇంతముందే అంగీకరింపబడి ప్రేమించి, క్షమాపణ పొంది యున్నాము.

## జీవించు

మనం ఎలా జీవించగలము

బైబిల్ గ్రంథంలో **జీవము, మరణము** అనేవి భావగర్భితమగు మాటలు. ఆత్మీయ మరణము, జీవము అంతేరీతిగా భౌతిక మరణము, జీవము గూర్చి బైబిల్ సూచించున్నది.
*"అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము"* (యోహాను 17:3).
ఆత్మీయ జీవితమును సూచించును.

ఈ క్రింద వచనములు భౌతిక మరణము గూర్చి సూచించుచున్నది.

*"మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతి పొందక యుండుట వలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దాని మీద చేవ్రాతను తుడిచి వేసి, మనకు అడ్డముల లేకుండా దానిని ఎత్తి వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనపరచెను"* (కొలస్సీ 2:13-14).

- ఈ వాక్యములను బట్టి మనకు రావలసిన వెలకు ఏమి జరిగినది?
    - దేవుడు వాటిని తొలగించాడు.
    - ఆయన వాటిని (క్రీస్తు యొక్క) సిలువకు కొట్టినాడు.

మోషే ధర్మశాస్త్రము ప్రకారం మనం జీవించుట లేదు. పైన చెప్పిన వచనములను చూచిన రీతిగా ఏవైతే మనలో ఇంకను నీతివంతమైన ఆచార సంబంధమైన స్వభావముద్వారా మనము చేయుచున్నాము. స్త్రీలుగా మనంతట మనమే అధిక శక్తితో చక్కని ప్రదర్శనను పోషించాలి. ఎప్పుడైతే మనం ఉజ్జీవం పొందుతామో, మన బలహీనతలు యందు చక్కని ప్రయత్నంలో వాటిని కప్పి వేయాలి.

రోమా 8:1లో దేవుడు మనకు తెలియజేయునది ఏమనగా "కాబట్టి ఇప్పుడు యేసుక్రీస్తు నందున్న వారికి ఏ శిక్ష విధియు లేదు"

- ఈ వాక్యము ననుసరించి "క్రీస్తు యేసునందున్న" వారికి నిజ స్థితి ఏమి?
    - మనకు ఏ శిక్ష విధియలేదు.
- మనలను మనం చూసుకున్నప్పుడు అది ఎలాంటి మార్పును చూపును?
- ఇది బైబిలు నుండి వచ్చినది అని తెలిసినప్పటి నుండి దేవుని ప్రజల పట్ల మనం ఎలా ప్రవర్తించుచున్నాము?

ఎప్పుడైతే పాపంలో పట్టబడిన స్త్రీతో యేసు మాట్లాడుచున్నాడో, ఆయన ఆమెను క్షమించాడు మరియు "నీవు వెళ్ళి ఇక పాపము చేయకుము" అని ఆమెతో చెప్పెను. ఎవరైతే క్షమించబడి విడుదల పొందిన వారి వలె ఒక క్రొత్త గుర్తింపు పొంది ఉండవలెనని ఆమెతో చెప్పియున్నాడు. అదే రీతిగా మనం క్షమించబడ్డాము, కాని ఆ యొక్క స్వాతంత్ర్యము మనకు ఒక బాధ్యతను, గుర్తింపునిచ్చింది. మరల మనము ఎన్నడూ తప్పిపోకుండా ఉండవలెనని దీని అర్ధము కాదు గాని మన జీవితంలో ఒక నూతన దిశను నిర్ణయించెను.

*"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను*

అబద్ధికునిగ చేయువారమగును. మరియు ఆయన వాక్యము మనలో ఉండును" (1 యోహాను 1:9–10).

- *దేవుని యొక్క క్షమాపణ కొరకు మనము ఏమి చేయవలసి ఉన్నది? ఎప్పుడెప్పుడు?*
  - *మన పాపములు ఒప్పుకొనుట.*

**చెప్పుట :**

**సవాలు –** *ఒప్పుకొనుట అనగా మనం చేసిన తప్పుడు ఆలోచనలు, తలంపులు మరియు పనులను మరియు దేవుని యెదుట సమ్మతించుటయైయున్నది. మనం చేసినది తప్పు అని ఆయనతో ఒప్పుకొనినప్పుడు దేవుని చేత మనం క్షమాపణ పొందగలము.*

*ఒప్పుదలకై సిద్ధపడుము (పెన్ను, పెన్సిల్, పేపరును గ్రూపులో ఉన్న వారందరికి అందించుము)*

**1. నీ యొక్క సొంత పాపముల పట్టికను సిద్ధపరచుము.**

*నీ జీవితములో ఆయనను సంతోషపరచని విషయములను చూపించమని దేవున్ని మౌనముగా అడుగుము. దేవుడు నీ మనస్సుకు తీసుకు వచ్చిన ప్రతి పాపమును పేపరుపై వ్రాయుము. వ్రాయుచు ఉండగా ప్రతి పాపము దేవునితో ఒప్పుకొనుము.*

*దేవునికి నీకు మధ్య ఉన్న పట్టిక గనుక యదార్థముగా సంపూర్ణముగా చేయుడి. నిన్ను ప్రేమించి, క్షమించే దేవుడు ఉన్నాడని గ్రహించి నీ పాపములు ఏమైనా సరే పేపరుపై వ్రాయుము. ఆయన ఏకైక కుమారుని నీకొరకు ఇచ్చియున్నారు.*

***2. నీవు వ్రాసిన పట్టికకు అడ్డముగా దేవుని యొక్క వాగ్దానమును వ్రాయండి.***

*నీవు వ్రాసిన పాపముల పట్టికకు అడ్డముగా దేవుని వాగ్దానము 1 యోహాను 1:9వచనము క్షమాపణ కొరకు వ్రాయండి. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన "నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును" అని చెప్పుచున్నది.*

***3. పట్టికను చింపివేయుడి***

*ఒప్పుకోలు ప్రార్థన అయిన తరువాత ఆయన యొక్క క్షమాపణను విశ్వాసము చేత పొందుము, దేవుడు నీ కొరకు ఇచ్చిన క్షమాపణ పొందునట్లు నీ పట్టికను ముక్కలు ముక్కలుగా చింపివేయుడి. దేవుడు ఏ రీతిగా నిన్ను క్షమించియున్నాడో అని నీవు తెలిసికొనుటకు వాటిని పూర్తిగా కాల్చివేయుడి, లేక చింపివేయుడి.*

***లోతుగా వెళ్ళుట :*** *క్షమాపణ అనేది నేరభావము నుండి స్వాతంత్ర్యమునిచ్చును.*

*ఈ వారంలో సంభవించిన పాపములను బయలుపరచుమని దేవున్ని అడుగుము. దేవుని ఎదుట ఒప్పుకొని క్షమించినందుకై కృతజ్ఞతలు చెప్పుము.*

## పాఠము – 3

# శక్తిమంతుడైన మన విమోచకుడు యేసు

*మగ్దలేను సినిమా నుండి క్లిప్‌ను చూడండి : అవమానముల నుండి విడుదల (5వ అధ్యాయము మగ్దలేనే మరియ దయ్యపు శక్తుల నుండి విడుదల 5:07 ని॥లు)*

**తెలుసుకో :**

*"వెంటనే ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచూ, ప్రకటించుచూ, ప్రతి పట్టణములోను, ప్రతి గ్రామములోను సంచారము చేయగా 12 మంది శిష్యులను, అపవిత్రాత్మలను వ్యాధులను పోగొట్టబడిన కొందరు స్త్రీలను, అనగా 7 దయ్యములు వదిలి పోయిన మగ్దలేనే అనబడిన మరియను హేరోదు యొక్క గృహ నిర్వాహకుడగు, కూజా భార్యయగు యోహన్నయు, సుసన్నయు ఆయనతో కూడా ఉండిరి వీరును ఇతరులనేకులను, తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచుండిరి" అని చెప్పుచున్నది. (లూకా 8:1–3).*

- *మగ్దలేనే యొక్క జీవితము ఆమె యేసు ఎరుగక ముందు ఎలా ఉందని అనుకుంటున్నారు?*
    - *బాధించబడింది, విరోధి, స్వాధీనంలో లేకపోవుట, బహిష్కరించబడింది*

**నీవు తెలుసుకో?**

*ఆ దినాలలో ఎవరైనను దురాత్మలచేత నడిపించబడినట్లయితే మరియు వారితో నివసించుచున్న వారిని అపవిత్రులుగా పరిగణించేవారు పవిత్రులు అని గుర్తించబడు వరకు వారిని దేవాలయంలోనికి గాని ఇతరులతో సాంగత్యము చేయనిచ్చేవారు కాదు.*

పాత నిబంధనలో దేవుడు యూదులు పాటించుటకు అనేక "నియమములు" ఇచ్చియున్నారు. ఎవరైన ఒకరు పవిత్రుడు లేక అపవిత్రులుగా గుర్తించుటకు ప్రవర్తన కొరకైన నియమములు ఇచ్చియున్నారు. ఒక వ్యక్తి అపవిత్రుడైనప్పుడు ప్రప్రధముగా అతడు లేక ఆమెను కడగా ఉంచవలెను. లేక ఆ ప్రజలు దేవునికి దూరముగా ఉండవలెను మరియు దేవునితోను, ప్రజలతోను సహవాసము తిరిగి పొందవలెనంటే వారు ముందుగా పవిత్రుడని నిర్ణయించబడాలి.

- ఈ సినిమా నందు యేసు మగ్దలేనాను ఎలా స్పదించినారో మరియు అపవిత్రను బట్టి తనకు తానుగా తీసుకున్న నిర్ణయం ఏమిటి?
    - ఆయన ఆమె దగ్గరకు వెళ్ళి ఆమెను ముట్టెను.
- యేసు వాటిని ఆజ్ఞాపించగానే దురాత్మలు వెళ్ళిపోవుటను బట్టి నీవు ఏమి అనుకునుచున్నావు?
    - ఆయన దేవుడు మరియు ఆత్మలు ఆయనకు విధేయత చూపుచున్నవి.
- మగ్దలేనే యొక్క జీవితములో ఎలాంటి మార్పు కలిగింది?
    - ఆమె నూతన వ్యక్తిగా మారింది,
    - బాధల నుంచి విడుదల పొందింది.

వాస్తవముగా యేసు శక్తివంతమైన విడుదల నిచ్చువాడు మన జీవితములో ఉన్న దురాత్మలపై ఆయనకు అధికారము కలదు. రుగ్మతలు ఆయన ఆజ్ఞకు విధేయత చూపును. దేవుడు మనలను అసహ్యమైన జీవితము నుండి విడుదల పొందుటకు సహాయపడును.

ఆయన పరిచర్య ప్రారంభములో ఆయన సినగోలులో నిలువబడి లేఖనముల యొక్క కొంత భాగమును చదివినాడు.

యెషయా 61:1–2; లూకా 4:18–19 ఇలా చెప్పుచున్నది. *"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదకు వచ్చియున్నది దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను నలిగిన హృదయములు గల వారిని దృఢపరచుటకును చెరలో ఉన్నవారికి విడుదలను బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును ప్రకటించుటకు నన్ను పంపియున్నారు".*

- ఆయన ఈ భూమి మీదకు వచ్చినప్పుడు యేసు యొక్క ఉద్దేశ్యము ఏమని ఈ వాక్యము చెప్పుచున్నది?
    - బంధింపబడి యున్న ప్రజలను విడిపించుటకు ఆయన వచ్చెను
- నీ జీవితంలో దేని నుండి నీవు విడుదల పొందనవసరత కలిగియున్నావు?
    - (నీ గ్రూపులో ఉన్న వారికి ఒకరికి ఒకరు తెలియనట్లయితే వారిని ఇద్దరిద్దరిగా చేయుము. నీవు ఒక నాయకునిగా దేవుడు నీజీవితంలో దేని నుండి నిన్ను విడిపించుయున్నారో నీవు వాటిని ఉంచుకొనుటకు ప్రోత్సహించవచ్చును).

**జీవించు :**

దేవునితో మనకున్న సంబంధాన్ని బట్టి మన యొక్క అలవాట్లు ఇబ్బందుల నుండి యేసు మనలను విడిపించును. ప్రపంచంలో

ఈరోజు మనం అనేక రకములైన అలవాట్లను గుర్తించుచున్నాము. అవి ఏమనగా

ఆహారం, సుఖం, షాపింగ్, డబ్బు, పేకాట, మధ్యము, డ్రగ్స్, లైంగిక సాహత్యము, దూరదర్శన్ లేక ఇంటర్నేట్ మొదలగునవి.

అంతేగాక వివిధ స్థాయిలను బట్టి ఏదైతే మనం అంతరంగములో ఉన్న దానిని బాహ్యముగా చూచి తృప్తి పొందే రీతిగా అలవాట్లు గలిగియున్నాము.

ఇవి చాలా ఆకర్షణీయమైన రీతిలో అలవాటు అవుతున్నాయి. – అవి స్వల్పకాల సుఖమును అందించును.

నీ యొక్క అలవాటు లేక ఇబ్బంది ఏదైనప్పటికిని వాటన్నిటి యొక్క పర్యవసానం ఏమనగా మన జీవితాలలో దేవుని యొక్క సంపూర్ణ శక్తితిని అనుభవించకుండా దూరముగా చేయును.

మన శక్తిమంతుడైన విమోచకుడు యేసు కొలస్సీ *1:13;14* ఆయన గూర్చి ఇలాగు చెప్పుచున్నది.

*"ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారంలో నుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేసెను"* ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది".

- ఈ వచనములు దేనిని గూర్చి మనకు బోధించుచున్నవి?
  - మనము చీకటికి సంబంధించిన వారము లేక వెలుగు సంబంధులము.
  - ఆయన నూతన జీవితమిచ్చుటకు యేసు శక్తి గలవాడు.

## మనం ఎలా జీవించాలి?

లోకంలో రెండు సామ్రాజ్యములున్నాయి. ఒకటి చీకటి, రెండవది వెలుగు. ఈ వచనములను బట్టి ఒక గొప్ప మార్పు చోటు చేసుకుంటుంది. మనం ఎప్పుడైతే యేసును వెంబడించుచున్నామో మనం చీకటి నుండి వెలుగులోనికి మార్పు చెందియున్నాము అని ఈ వాక్య భాగం తెలియజేయుచున్నాము.

మగ్ధలేన మరియ వలె మనము కూడా దేవుని యొక్క స్వాతంత్ర్యాన్ని, ఉద్ధేశ్యాన్ని దాస్యపు యొక్క శక్తి నుండి మరియు పాపము నుండి జీవమునకు విడుదల చేయబడియున్నాము. మనము ఎక్కడైతే దేవున్ని ముఖాముఖిగా చూచి ఆయన ప్రేమను, క్షమాపణను మరియు నిత్య జీవమును పొందగలమో ఆ నూతన రాజ్యంలోనికి ప్రవేశించుచున్నాము. క్రీస్తు శక్తి ద్వారా మనము స్వాతంత్ర్యము అనగా ద్వేషమును అధిగమించే భయము మరియు దురాలవాట్లు విడిచి జీవించుట ప్రారంభిస్తాము. క్రీస్తును వెంబడించుచున్నప్పుడు సమస్యలు అనేవి ముగింపు కావనేవి గుర్తించుకోవాలి. ఎవరైతే బైబిలు గ్రంథంలో ఎక్కువ భాగములో వ్రాసాడో అపో॥ పౌలు కూడా సమస్యలు కలిగి యున్నాడు. 2 కొరింథీ 1:8–11 పరిశీలిద్దాం *"సహోదరులారా, ఆసియాలో మాకు తటస్థించిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు; అదేదనగా మేము బ్రతుకుదమను నమ్మకము లేక యుండునట్లుగా మా శక్తికి మించిన అత్యధిక భారము వలన కృంగిపోతిమి. మరియు మృతులను లేపు దేవుని యందేగాని, మా యందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణమగుదుమను నిశ్చయము మా మట్టుకు మాకు కలిగియుండెను. ఆయన అట్టి గొప్ప మరణము నుండి మమ్మును తప్పించెను. ఇక ముందుకును తప్పించును మరియు మా కొరకు ప్రార్థన చేయుట వలన మీరు కూడా సహాయము చేయుచుండగా, ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయన యందు నిరీక్షణ గలవారమై యున్నాము. అందువలన అనేకుల ప్రార్థన ద్వారా, మాకు కలిగిన కృపావరము కొరకు అనేకుల చేత మా విషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లించబడును".*

- ఈ వచనములో పౌలు ఏ విధంగా శ్రమను అనుభవించుచున్నాడు?
- దేవుని యందు నమ్మిక మరియు నిరీక్షణ చూపించాడు.
- దేవునిపై ఆధారపడినప్పుడు నీకు కలిగినప్పుడు నీ జీవితములో ఏదైన తేడా ఉంటుందా?

**చెప్పుము :**

మగ్ధలేన మరియ యొక్క సమస్య ఏమనగా దురాత్మలు. మనం ఈ రోజున ఎదుర్కొన్న సమస్య ఇలాంటిది కాదు. కాని యేసు ఇదే విధమైన శక్తులపైన విమోచకుడుగా ఆమెను చేసి ఉన్నాడు.మనకు కూడా ఆయన శక్తివంతుడైన వారిగా ఉండగోరుచున్నాడు. మన విశ్వాస యాత్రలో మనం ఎక్కడ ఉన్నామో అనేది కాదు. ఇబ్బందులనేవి మనందరికీ ఉన్నాయి.

**సవాలు :**

ఈ వారములో నీకున్న కొన్ని ఇబ్బందులను దేవునికి అప్పగించి విడుదల ఇవ్వమని ఆయనను అడుగుదువా?

నీవు నేర్చుకున్న వాటిని వేరొకరికి పంచుకొనుము.

**లోతుగా వెళ్ళుట :**

కొలస్సీ 1:13–14 కంఠస్థం కొరకు వ్రాసి నీవు అర్థం చేసుకొని సత్యం కొరకు జీవించునట్లు దేవుని సహాయం అడుగుము.

## పాఠము – 4

# కరుణగల మన పోషకుడు యేసు

**మగ్దలేను సినిమా నుండి క్లిప్‌ను చూడండి : అవమానముల నుండి విడుదల (6వ అధ్యాయము యేసు స్వస్థపరచును మరియు బోధించును 1:00 ని॥లు)**

**తెలుసుకో :**

లూకా 7:11-17 *"వెంటనే ఆయన నయీనను ఒక ఊరికి వెళ్ళుచుండగా ఆయన శిష్యులను బహు జన సమూహమును ఆయనతో కూడ వెళ్ళుచుండిరి. ఆయన ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు, చనిపోయిన ఒకడు వెలుపలికి మోసికొనపోబడుచుండెను; అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు; ఆ ఊరి జనులు అనేకులు ఆమెతో కూడ ఉండిరి. ప్రభువు ఆమెను చూచి ఆమె యందు కనికరపడి – ఏడ్వవద్దని ఆమెతో చెప్పి"* దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్న వారు నిలిచిరి. ఆయన – చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నానగా ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాట్లాడ సాగెను; ఆయన అతన్ని అతని తల్లికి అప్పగించెను. అందరూ భయక్రాంతులై – మనలో గొప్ప ప్రవక్త బయలు దేరి యున్నాడనియు, దేవుడు తన ప్రజలకు దర్శనమనుగ్రహించి యున్నాడనియు దేవున్ని మహిమపరచిరి. ఆయన్ను గూర్చిన ఈ సమాచారము యూదయ యందతటను చుట్టూ పట్ల ప్రదేశమందతట వ్యాపించెను.

- ఈ స్త్రీ పరిస్థితి ఎలా ఉన్నది?
  - ఆమె విధవరాలు
  - తన ఏకైక కుమారుడు చనిపోయెను.
- ఆమెతో యేసు ఎలా స్పందించెను? ఆ పరిస్థితిలో యేసు ఆమెకు ఏమి అనుగ్రహించెను?
  - కుమారునికి జీవమును తిరిగి ఇచ్చెను.

**మీకు తెలుసా?**

http: www.stathanasius.org/bible/oct 8 2000. html source నుండి తీసుకొనబడెను.

నయీనను అను ఊరి యొక్క విధవరాలు ఆర్థికంగా చాలా పేదరాలు. అని లూకాలో జరిగిన విషయాలు వివరించుచున్నవి. మొదటిగా చనిపోయిన వ్యక్తి అందరికి కనబడే విధంగా పాడెపై తీసుకు వెళ్ళబడుచున్నారు. (14వ వచనం) రెండవదిగా అతనితో యేసు చెప్పాడు. యవ్వనుడా లెమ్మని నీతో చెప్పుచున్నాననెను. (14వ వచనం), వాడు లేచి కూర్చుండిక మాట్లాడసాడెను. అక్కడ ఎవరూ లేక పోవుటచే విధవరాలు కుమారునికి చుట్టవలసిన బట్టలు కూడా చుట్టియుండలేదు. పాతి పెట్టుటకు వెళ్ళినప్పుడు చుట్టవలసిన బట్టలు లేకుండా బహిరంగముగా తీసుకొని వెళ్ళుటను బట్టి చూస్తే ఎలాంటి జీవనాధారము లేని వానిగా అనుకొనవచ్చును. స్పష్టంగా ఆ విధవరాలు చాలా పేదరాలు.

*"మోషే ధర్మశాస్త్రము" బట్టి విధవరాలు పెద్ద కుమారుడు, వాస్తవమునకు అతనికి ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు ఏమి లేవు. ఎవరికైతే జన్మ హక్కు, ఆస్తి హక్కు ఎక్కువ భాగం ఉంటుందో వారే ఆమెకు సహాయపడే బాధ్యత ఉన్నది. అధనముగా ఆ దినములలో బలవంతముగా విధవరాలి యొక్క ఆస్తిని అంతటిని కొల్పోతే పరిసయ్యులు సద్దుకయ్యులు ఆమె ఇంటిని బలవంతముగా* మూసి వేసేవారు. (మత్తయి 23:14).

- యేసు చనిపోయిన తన కుమారున్ని లేపినందును బట్టి విధవరాలికి ఏమి అర్థమిచ్చుచున్నది?
- ఆమె చుట్టూ తిరుగుచూ ఉన్న ఆశ లేని పరిస్థితులో ఆమె దేనిని వెదకి ఉండవచ్చును?

కీర్తనలు 68:5 లో చెప్పునది *"తన పరిశుద్ధాలయమందుండు దేవుడు, తండ్రి లేని వారికి తండ్రియు విధవరాండ్రకు న్యాయ కర్తయై యున్నాడు".*

- దేవుని యొక్క స్వభావము గూర్చి ఈ భాగము ఏమి తెలియజేయుచున్నది?
  - మన అవసరముల గూర్చి ఆయన శ్రద్ధ వహించెను.
  - మన జీవితాలలో నష్టమును ఆయన అర్థం చేసుకొనును.

**జీవించు :**

విధవరాలివలె మన అందరికి అలాంటి పరిస్థితులు నిండికొనియుంటున్నాయి.

**మనం ఎలా జీవించాలి?**

– అమెరికాలో 40 లక్షల మంది 18 సం॥ల పైబడిన వారు ప్రతి సం॥ము వ్యాకులత వలన వచ్చే దుష్పరిణామాలకు లోనవుచున్నారు.

–అమెరికాలో వ్యాకులతను మానసిక ఆరోగ్య సమస్యలు అనేవి మొదటి స్థానంలో ఉన్నాయి, నిరాశను అధిగమించే సంఖ్య కూడా అలాగే ఉంది.

–వ్యాకులత మరియు ఒత్తిడిని పురుషుల కంటే స్త్రీలు రెండింతలుగా పొందుచున్నారు.

–వ్యాకులత అనే రుగ్మతను బట్టి అనేక సం॥నికి 46.6 కోట్ల డాలర్లు నష్టపోతుంది. 88% యొక్క ఉత్పత్తి కొల్పోతుంది.

National Instiure of Mantal Health. Kessler RC, Chiu WT, Demler O, Walters EE. Arvhives of General Psychiatry, 2005 Jun :62 (6) 617-27.

2-3 National Instiure of Mental Health. Based on 7/1/98 U.S. Census resident po[ulation estimate of 143.3 million, age 18-54

Based on 1990 figures of direct and indirect costs. July 1999 Journa og Clinical Psychiatry.

Note : Bold formating added by the National Institute of Anxiety and Stress, Inc.

- ప్రస్తుతానికి నీవు దేనిని గూర్చి చింతించుచున్నావు?

ఫిలిప్పీ 4:6–7,19 చెప్పునది ఏమనగా *"దేనిని గూర్చి చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధనా విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్తకముగా నీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకు, మీ తలంపులకు కావలియుండెను..... కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతి అవసరము తీర్చును".*

- "సమస్తము" అనే మాటలో ఏ అవసరములు ఇమిడి యున్నవి?
    - కొన్ని అవసరములు వాటి పేర్లు కలిగియుండుము.
- ఒక వేళ ఇది దేవుని యొక్క వాగ్ధానము అయితే, మన స్పందన ఏమిటి?
    - నమ్మకం, వ్యాకుల పడకుండుట
- మా యొక్క అవసరములను దేవుడు త్వరగా అనుగ్రహించునప్పుడు ఆయనను మనం నమ్మి యుండగలమా?

మత్తయి 6:31–34 చెప్పునది *"కాబట్టి ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో ఏమి ధరించుకుందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదుకుడి; అప్పుడు అవన్నీయు మీకనుగ్రహింపబడును రేపటిని గూర్చి చింతింపకుడి రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించుము; ఏనాటికీడు ఆనాటికి చాలును".*

- ఈ వచనముల్లో దేవుడు ఏమి చేయాలని మనలను అడుగుచున్నాడు?
    - చింతించవద్దు
    - దేవుని రాజ్యమును మొదట వెదకుడి.
    - మన అవసరములను తీర్చు కొనుటకు దేవున్ని నమ్మండి
- "దేవుని రాజ్యము నీతిని మొదట వెదకుట" అనే దాన్ని బట్టి నీవు ఏమనుకుంటున్నావు?
    - ఆయన గూర్చి తెలుసుకొనుటకు సమయము వెచ్చించాలి.
    - ఆయనకు ప్రార్ధన చేయుటకు సమయం వెచ్చించాలి.
- నీ జీవితమునకు నీ సత్యములను అన్వయించుకొనుటకు అనుసరించదగిన కొన్ని మార్గములు ఏవి?

**చెప్పుట**

1 పేతురు 5:7 *"ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి"* అని చెప్పుచున్నది.

మత్తయి 11:28 "ప్రయాసపడి భారము మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును"

నీ జీవితంలో యేసు కనికర పూర్ణుడై అను(గహించువాడని దీనిని నుండి ఎలా ఉండగలవు?

నాకు ఎక్కువ చెప్పండి.

బైబిల్‌లో "మోపుడి" అను దానిని గాడిద లేక గు(రం లాంటి జంతువుపై భౌతిక సంబంధమైన భారమును వేయుట. అక్షరాను సారంగా మన భారములు చింతలను యేసు నాపై మోపుడి అని మనలను పిలచుచున్నాడు.

**సవాలు :** దేవునిపై "మోపుటకు" నీవు ఏమైనా విషయములను కలిగి యున్నావా?

ఉదా : ఆర్ధిక పరమైన, విరిగిన సంబంధాలు, భౌతిక అవసరాలు (ఆహారం, వస్త్రాలు, ఆరోగ్యం మొదలగునవి) ఉద్రేకపూర్వకమైన అవసరాలు (భయము, చింత నేరము, సిగ్గు, ఒంటరితనము, నిరాశ మొదలగునవి) పని, కుటుంబము, ఇతరులు.

ఈ విషయాలను గురించి ఇద్దరు ఇద్దరిగా ఏర్పరచి ఒకరితో నొకరు ప్రార్ధన చేయుడని చెప్పెను.

**లోతుగా వెళ్ళుట :**

నీ యొక్క జీవితంలో కష్టమైన దానిని గురించి తీర్మానించడానికి దేవుని సహాయము చేయమని అడుగుము. వచ్చే వారం నీ ప్రార్ధనకు ఎలాంటి స్పందన వచ్చినదో పంచుకొనుము.

## పాఠము - 5

# పరిపూర్ణ విమోచకుడు మన యేసు

మగ్దలేన సినిమా నుండి క్లిప్‌ను చూడండి : అవమానముల నుండి విడుదల (9వ అధ్యాయము చనిపోయిన బాలికను మరియు రక్త స్రావ స్త్రీని స్వస్థపరచుట 3:00 ని॥లు)

**తెలుసుకో :**

మార్కు 5:25-34 *"పండ్రెండ్ల నుండి రక్త స్రావము కలిగిన ఒక స్త్రీ ఉండెను ఆమె అనేక వైద్యుల చేత ఎన్నో తిప్పలపడి తనకు కలిగినదంతయు వ్యయము చేసికొని, యెంత మాత్రమును ప్రయోజనము లేక మరింత సంకటపడెను. ఆమె యేసును గూర్చి విని నేను ఆయన వస్త్రములు మాత్రము ముట్టిన బాగుపడుదుననుకొని, జనసమూహములో ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రము ముట్టెను. వెంటనే ఆమె రక్తధార కట్టెను గనుక తన శరీరములోని ఆ బాధ నివారణయైనదని గ్రహించుకొనెను. వెంటనే యేసు తనలో నుండి ప్రభావము బయలు వెళ్లెనని తనలో తానుగ్రహించి, జనసమూహమువైపు తిరిగి నా వస్త్రములు ముట్టినదెవరని అడుగగా ఆయన శిష్యులు జనసమూహము నీ మీద పడుచుండుట చూచుచున్నావే; నన్ను ముట్టిన దెవడని అడుగుచున్నావా? అనిరి. ఆ కార్యము చేసిన ఆమెను కనుగొనవలెనని ఆయన చుట్టు చూచెను. అప్పుడా స్త్రీ తనకు జరిగినది యెరిగి, భయపడి, వణకుచువచ్చి, ఆయన ఎదుట సాగిలపడి, తన సంగతి యంతయు ఆయనతో చెప్పెను. అందుకాయన కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవై పొమ్ము; నీ బాధ నివారణయై నీకు స్వస్థత కలుగును గాక అని ఆమెతో చెప్పెను".* అని బైబిల్ చెప్పుచున్నది.

ఈ రక్తస్రావము ఆమె యొక్క ఋతు క్రమమునకు సంబంధించినదిగా పండితులు అంగీకరించుచున్నారు.

**మీకు తెలుసా :**

లేవీ 15:19-23; 25,28 నందు ఒక స్త్రీ నడవవలసిన ప్రామాణికములను ఇక్కడ వివరింపబడియున్నవి. ఈ వచనములను మనము చదివినప్పుడు ఈ స్త్రీ యొక్క ఒంటరి తనము మరియు నిరాశలను బట్టి ఆమె 12 సంవత్సరాలు అపరిశుభ్రతతో ఉన్నదని గ్రహించాలి.

"స్త్రీ దేహమందుండు స్రావము రక్త స్రావమైన యెడల ఆమె యేడు దినములు కడగా ఉండవలెను. ఆమెను ముట్టు వారందరు సాయంకాలము వరకు అపవిత్రులగుదురు. ఆమె కడగా ఉన్నప్పుడు ఆమె దేని మీద పండుకొనునో అది అపవిత్రమగును; ఆమె దేనిమీద కూర్చుండునో అది అపవిత్రమగును. ఆమె పడకను ముట్టు ప్రతి వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్ళతో స్నానము చేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. అది ఆమె పరుపుమీదనైనను ఆమె కూర్చుండిన దానిమీదనైనను ఉండిన యెడల దానిని ముట్టు వాడు సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. ఒక స్త్రీ కడగా ఉండుకాలమునకు ముందుగా ఆమె రక్త స్రావము ఇంక అనేక దినములు స్రవించినను ఆమె అపవిత్రత ఆమె కడగానుండు దినములలో వలెనే ఆ స్రావదినములన్నియు ఉండును, ఆమె అపవిత్రురాలు. ఆమె ఆ స్రావము కుదిరికొని అవి తీరిన తరువాత పవిత్రురాలగును".

- ఈ స్త్రీ యొక్క పరిస్థితి ఏమిటి? ఎంత కాలం ఆమె బాధపడియున్నది? దీని వల్ల ఆమె ఏమి అనుభవించినది?
  - ఎల్లప్పుడు బహిష్టుతో ఉండేది.
  - 12 సం॥లు
  - ఆమె జీవితమును అంతయూ దానికే వెచ్చించింది.
- యేసును గూర్చి ఆమె విన్నప్పుడు ఆమె స్పందన ఏమిటి?
  - ఆమె వెళ్ళి ఆయన వస్త్రపు చెంగును ముట్టెను.
- ఈ స్త్రీ ఇతరులచే బాధింపబడింది?
  - స్నేహితులు, కుటుంబములోని వారు ఆమెను తృణీకరించేవారు.
  - ఆమె పనికి వెళ్ళేది కాదు, సంఘమునకు వెళ్ళలేకపోయేది.
  - ఆమె చాలా ఒంటరితనం అనుభవించి ఉండవచ్చు.
- యేసు ఏవిధంగా ఈ అవసరాలన్నిటిని సమకూర్చుచూ స్వస్థత పరచెను?

నీ జీవితంలో అనేక రకములైన పరిస్థితులలో దేవుడు మీ పట్ల శ్రద్ధ వహించెను. ఆయన సంపూర్ణముగా చేయువాడు కారణమేమనగా ఆయన నిన్ను గూర్చి బహు శ్రద్ధ కలిగియున్నాడు. ఆయనతో సంబంధము కలిగి వృద్ధి చెందవలయుననేది ఆయనకు ఉన్న ఆశ.

**జీవించు :**

*"గొప్ప స్వస్థత నిచ్చునది యేసు శక్తి లేక ఆయన కనికరమా, నాకు తెలియదు"* – మగ్ధలేన మరియ, మగ్ధలేన: అవమానము నుండి విడుదల.

యధాస్థితికి రావడం అనేది ఒక పద్ధతి. ఈ స్త్రీ 12 సం॥లు నిరీక్షించి తన సొమ్మంతయు వ్యయపరచి ఎప్పుడైతే ఒక సరైన సమయం వచ్చిందో అప్పుడు ఆమె యేసు నొద్దకు వచ్చి తన విశ్వాసములో స్పందించి స్వస్థత పొంది దేవున్ని మహిమపరచెను. ఆయన యొక్క నిర్ణయము చొప్పున మన కొరకు దేవుడు అన్నిటిని అదుపులో ఉంచుకొనుము.

ఈ స్త్రీ వలె మనం ఎప్పుడైతే విశ్వాసాన్ని చూపించుదుమో అప్పుడాయన ఎన్నో విధాలుగా మనలను స్వస్థపరచువాడుగా, లేక మనం ఎదురు చూచిన విధానములోనే కాకుండా వేరే విధంగా ఆయన కార్యం చేయును. ఆయన చిత్తమును మన కొరకు అంగీకరించి ఇష్టపడుట ఎంతో ముఖ్యము.

హెబ్రీ 4:15–16 *"మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము"* అని చెప్పుచున్నది.

- దేవుని యొద్దకు వచ్చుటకు ఏ విషయాలు నిన్ను ధైర్య పరచును?
  - ఈ స్త్రీ దేనినైతే ఆశపడి ఉన్నదో దానిని యేసు నొందనుండి ఆమె భౌతిక సంబంధమైన స్వస్థతను పొందగలిగినది?
  - దేవుడు మనకు ఎలా చేయాలని నీవు అనుకుందువో జవాబు రాని పక్షంలో దాని యొక్క అర్థం ఏమిటి?

అపో॥ పౌలు 2 కొరింథీ 12:7–10లో తన వ్యక్తిగత అనుభవము నుండి చివరి ప్రశ్నకు మనకు జవాబు ఇచ్చుచున్నాడు. *"నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక ముల్లు, నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము, నన్ను నగలగొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెను. అది నా యొద్ద నుండి తొలగిపోవలెనని దాని విషయమై ముమ్మారు ప్రభువును వేడుకొంటిని. అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీసు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును. నేనెప్పుడు బలహీనుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతలలోను నిందలోను ఇబ్బందులలోను హింసలలోను ఉపద్రవములోను నేను సంతోషించుచున్నాను"* అని బైబిలు చెప్పుచున్నది.

పౌలు అడిగినప్పుడు దేవుడు స్వస్థపరచలేదు కాని అతని బలహీనతల యందు దేవుని శక్తి మీద ఆధారపడి జీవించుటకు బలవంతము చేయబడెను.

యాకోబు 1:2–4 *"నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైను కొదువలేని వారునై యుండునట్లు • ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి"* అని చెప్పుచున్నది.

- ఈ యొక్క వచనములను బట్టి దేవుడు మనలను యదాస్థితికి తీసుకురాకపోవడానికి లేక మనం ఎదురు చూచే విధంగా ప్రార్ధనకు జవాబులు ఇవ్వకుండుటకు కారణాలేవి?
  - మన విశ్వాసాన్ని పరీక్షించుటకు
  - మనం సంపూర్ణులుగా మారి పరిక్వత పొందునట్లుగా

**చెప్పుట :**

కీర్తనలు 147:3 *"గుండె చెదరిన వారిని ఆయన బాగుచేయువాడు వారి గాయములు కట్టువాడు"* అని చెప్పుచున్నది.

కీర్తనలు 23:1–3 *"యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు, పచ్చిగల చోట్ల ఆయన నన్ను పరుండజేయుచున్నాడు శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు తన నామమును బట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు"* అని చెప్పుచున్నది.

**సవాలు :**

నీ జీవితంలో యధాస్థితికి రావలసిన అతి ప్రాముఖ్యమైన విషయం ఏది?

ఇలాంటి స్థితిలో మీరు ఎలా ఉండాలని అనుకుంటున్నారు?

**లోతుగా వెళ్ళుట :**

నీ జీవితంలో తిరిగి పూర్వ స్థితి పొందాలి అనే విషయాలను వ్రాయండి. ఇవి భౌతికముగా సంబంధ బాంధవ్యాలు, ఆత్మీయ లేక ఇతరమైనవి. వాటన్నిటిని ప్రభువుకు సమర్పించి, వాటన్నిటిని ఆయనకు సంపూర్ణముగా యధాస్థితికి తీసుకొచ్చినట్లు విశ్వాసముతో నమ్ముము.

నీ జీవితములో ఇంకను యధాస్థితికి రానివి ఏదైన ఉన్నట్లయితే ప్రభువుకు అప్పగింపుము. ఆయన జవాబు ఏదైనా సరే దాన్ని బట్టి వందనములు చెప్పుము. దేవునికే కృతజ్ఞతలు చెప్పుట అనేది విశ్వాసము కనుపరచుట. ఆశించిన దానిని విడువవద్దు. ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు.

మనలో అనేకులకు చాలా లోతైన మరియు పరిష్కారము కాని సమస్యలు ఉండునని గ్రహించండి. వాటి కొరకు మీరు స్నేహితులను నమ్మి ఉండవచ్చు, పాస్టర్స్ లేక సలహాదారుల నుండి ఎదురు చూచి ఉండవచ్చును. దేవుని యొద్ద పొందుకునే సంపూర్ణ స్థితి కొరకు మీరు ముందుకు వెళ్ళుటకు భయపడవద్దు. మీకు సహాయము చేయడానికి మంచి వ్యక్తి అనుగ్రహించుమని దేవుని సహాయము అడుగుము.

## పాఠము - 6

# సంధిపరచువాడు మన యేసు

మగ్దలేన సినిమా నుండి క్లిప్‌ను చూడండి : అవమానముల నుండి విడుదల (7వ అధ్యాయము బావి దగ్గర స్త్రీ 5:45 ని॥లు)

**తెలుసుకో :**

యోహాను 4:7,9-26, 28-30; 39-40

యూదయ నుండి గలలీయాకు తన శిష్యుల కలసి ప్రయాణమై వెళ్ళుచూ సమరయను దాటి వెళ్ళవలసి యుండగా మధ్యాహ్నము అగుటచే విశ్రాంతి కొరకు కొంచెం సేపు యాకోబు బావి దగ్గర నిలిచెను.

*"సమరయ స్త్రీ ఒకతె నీళ్లు చేదుకొనుటకు అక్కడికి రాగా యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను.*

*ఆ సమరయ స్త్రీ యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని యేలాగు అడుగుచున్నావని ఆయనతో చెప్పెను. ఏలయనగా యూదులు సమరయులతో సాంగత్యము చేయరు"*

*"అందుకు యేసు నీవు దేవుని వరమును నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్న వాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజలమిచ్చునని ఆమెతో చెప్పెను"*

*"అప్పుడా స్త్రీ అయ్యా, యీ బావి లోతైనది, చేదుకొనుటకు నీకేమియు లేదే; ఆ జీవజలము ఏలాగు నీకు దొరకును? తానును తన కుమాళ్లును, పశువులను, యీ బావినీళ్లు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబుకంటె నీవు గొప్పవాడవా? అని ఆయనను అడిగెను".*

*"అందుకు యేసు ఈ నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ ఆయనను చూచి అయ్యా, నేను దప్పిగొనకుండునట్లును, చేదుకొనుట కింతదూరము రాకుండునట్లును ఆ నీళ్లు నాకు దయచేయుమని అడుగగా యేసు నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను"*

*"ఆ స్త్రీ నాకు పెనిమిటి లేదనగా, యేసు ఆమెతో నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాట సరియే; నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాదు; సత్యమే చెప్పితివనెను".*

*"అప్పుడా స్త్రీ అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు.*

*"నా మాట నమ్ముము; మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు; దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను".*

*"ఆ స్త్రీ ఆయనతో – క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా"*

*"యేసు నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను".*

*"ఆ స్త్రీ తన కుండవిడిచిపెట్టి ఊరిలోనికి వెళ్లి మీరు వచ్చి,నేను చేసిన వన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి; ఈయన క్రీస్తు కాడా అని ఊరిలో నుండి బయలుదేరి ఆయన యొద్దకు వచ్చుచుండిరి. నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి. ఆ సమరయులు ఆయన యొద్దకు వచ్చి, తమ యొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక ఆయన అక్కడ రెండు దినములుండెను".*

- ఈ స్త్రీ యొక్క పరిస్థితి ఏమి?
  - సమరయాకు చెందినది (సంపూర్ణత లేనిది, క్రింద చూడుము),
  - 5 సార్లు వివాహము చేసుకున్నది.
  - వివాహము కాకుండి వేరొకరితో జీవిస్తుంది.
- ఈ స్త్రీతో యేసు మాట్లాడలనుకున్నాడు. ఇది ఆయన స్వభావము ఎలాంటిదని బయలుపరచినది?
  - మనము ఏ స్థాయిలో ఉన్నమో, తెగ లేక వివాహపు స్థితి గూర్చి యేసుకు ఏమాత్రము అవసరము లేదు.

**నీకు తెలుసా :**

✻ మొదటి శతాబ్ధములో పాలస్తీన్లు యొక్క ఆచారము ఏమనగా తెలియనటువంటి వారితో ఆడలేక మగవారితోనైనా సంభాషించుట అనేది అంగీకారయోగ్యమైనది కాదు.

✻ ఆ సమయములో యూదులకు, సమరయులకు యుద్ధ వాతావరణము లాంటి పరిస్థితి ఉండేది. అప్పుడు సమరయులు వైవిధ్యము గల జాతివారు. ఆ సమరయ స్త్రీ యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకు నీళ్ళిమ్మని అడుగుచున్నావని ఆయనతో అనెను. యూదులకు ఆ సమయములో "సమరయ" అనే మాట "కుక్క" అనేదిగా తలంచేవారు.

✻ మధ్యాహ్నము బావి దగ్గరకు వచ్చిన స్త్రీ మనతో కొన్ని వాస్తవాలను తన గూర్చి చెప్పుచున్నది. ఆమె వృత్తిని బట్టి త్రోసివేయబడిందిగా ఆమెకు పేరు పడి ఉండవచ్చు.

యేసు తనకు ఒక గ్లాసు నీళ్ళు ఇమ్మనే మాట కంటే ఎక్కువ తనతో మాట్లాడదని సమరయ స్త్రీ అనుకొనవచ్చును?

యోహాను 4:16-18 *"యేసు నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ నాకు పెనిమిటి లేదనగా, యేసు ఆమెతో నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాట సరియే"* అని చెప్పుచున్నది.

- సమరయ స్త్రీని యేసు ఆమె భర్తను గూర్చి ఎందుకు అడిగియున్నారని నీవనుకుంటున్నావు?
  - ఆమె గూర్చి ఆయనకు పూర్తిగా తెలియును అనే విషయం ఆమె గ్రహించవలెననునది. (ఒక ప్రత్యేకమైన జవాబు ఇక్కడ దొరికింది. మనం అనుకునే వాళ్ళకే తప్ప యేసు ఆమె గురించి ఏమనుకున్నాడో కూడా మనకు తెలియదు).
- యేసు యొక్క ఉద్ధేశ్యము నీవు గ్రహించింది శిక్షించుట లేక కనికరపడుట? ఎందువల్ల?
  - ఒక వేళ యేసుతో ఈ విధమైన సంభాషణ జరిగితే ఆయన నీతో ఏమి చెప్పవలెనని నీవు అనుకుంటావు?

స్త్రీ గురించి యేసు ఉన్నది ఉన్నట్లుగా తన గతం, ప్రస్తుతం మరియు ఇప్పుడు బ్రతుకున్న బ్రతుకును చెప్పెను. ఆయన నుండి ఏది తన జీవితములో దాగియుండలేదు. ఆమె జీవితములోని బాధ మరియు విరిగిన జీవితము ఆయనకు తెలిసియున్నది కాని ఆయన ఆమెను తృణీకరించలేదు. ఆయన జీవితం ద్వారా ఆమె ఎలా జీవించాలో అని కనికరత్వమును చూపించినాడు.

యోహాను 4:28-30; 39-42 *"ఆ స్త్రీ తన కుండవిడిచిపెట్టి ఊరిలోనికి వెళ్లి మీరు వచ్చి,నేను చేసిన వన్నియు నాతో చెప్పిన మనుష్యుని చూడుడి; ఈయన క్రీస్తు కాడా అని ఊరిలో నుండి బయలుదేరి ఆయన యొద్దకు వచ్చుచుండిరి. నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి. ఆ సమరయులు ఆయన యొద్దకు వచ్చి, తమ యొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక ఆయన అక్కడ రెండు దినములుండెను. ఆయన మాట విని నందున ఇంకను అనేకులు నమ్మి ఆ స్త్రీని చూచి - ఇక మీదట నీవు చెప్పిన మాటలను బట్టి మామట్టుకు మేము విని, ఈయన నిజముగ లోక రక్షకుడని తెలుసుకొని నమ్ముచున్నామనిరి"* అని చెప్పుచున్నది.

- "మనలను సమాధానపరచువాడు యేసు" అను చిన్న పాఠము నందు "సమాధానం" అను మాటకు అర్ధం ఏమనుకుంటున్నారు?
  - జీవమునకు తీసుకొని వచ్చుట
  - సంబంధమునకు తీసుకొని వచ్చుట.
- ఈ భాగమునందు ఎలాగు "సమాధాన స్థితి" అనేది ఎలాగు జరిగింది?
  - ఆమెతో యేసు మాట్లాడెను.
  - తన జీవితములో ఇంకా ఇది దాచుకొని ఉన్నాను అనుకోవడానికి ఒకటి కూడా ఆమెకు కలిగి లేదు.
  - పట్టణములోని ప్రజలలో ఆమె సంబంధము తిరిగి యధాస్థితికి తీసుకురాబడింది.

**జీవించు :**

దేవునితో ఎవరైతే సమాధానం పొందుచున్నారో వారి యొక్క ఉద్దేశ్యాలలో ఆలోచనలలో గొప్ప మార్పును అనుభవించుచున్నారు. "నూతనమైనవారు" గా మారుచున్నారు. ఆ సమరయ స్త్రీ ముఖము మనం చూచినట్లయితే ఆమె మారిన స్థితి పట్టణంలోనికి ఆమె పరుగెత్తికొని వెళ్ళినట్లు చేసింది.

2 కొరింథీ 5:17-21

*"జీవించువారు తమ కొరకు కాక తమ నిమిత్తము మృతి పొంది తిరిగి లేచిన వారికొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెనని నిశ్చయించుకొనుచున్నాము. కావున ఇక మీదట మేము శరీర రీతిగా ఎవనినైనను యెరుగము; మేము క్రీస్తు శరీర రీతిగా ఎరిగియుండుననిని ఇక మీదట ఆయనను అలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇవిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను; అదేమనగా దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తు*

*నందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనునట్లు క్రీస్తుకు రాయబారులమై – దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను".*

రోమా 5:8–10 *"అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగనే క్రీస్తు మన కొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము. ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము"* అని బైబిలు చెప్పుచున్నది.

- పైనున్న వచనములను బట్టి, మనం దేవునితో సమాధానపరచబడినప్పుడు జీవితాలకు ఏమి సంభవించును?
  - మనం నూతనసృష్టి,
  - మనం క్రీస్తుకు రాయబారులం,
  - మనం నీతిమంతులం.
  - దేవుని ఉగ్రత నుండి రక్షించబడినవారము.
- యేసు నీకు "సమాధానపరచువాడు"గా ఏ మార్పును నీవు చెప్పగలవు?

**చెప్పుము**

యేసుతో సమరయ స్త్రీతో మాట్లాడిన సంభాషణ యొక్క ఫలితాలు రెండు జరిగినాయి.

➢దేవునికి సంబంధము లేకుండా చేయుటకు తన గత జీవితం ఏ మాత్రము లేదు.

➢పట్టణంలో అనేక మంది ఆమెతో పాటు విశ్వాసులుగా మారినారు.

గలతీ 3:28 *"ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీఅని లేదు; యేసుక్రీస్తు నందు మీరందరూ ఏకముగా ఉన్నారు"* అని బైబిలు చెప్పుచున్నది.

దేవునితో మరియు ఇతరులతో సహవాసమును అనుభవించకుండునట్లు చేసే అంశాలు ఏమనగా ఆటంకములు.

- ఈ లోకంలో ప్రస్తుత దినాల్లో స్త్రీలు ఎదుర్కొనే ఆటంకములు ఏవి?
  - ఎదురు చూసేవాటికి సంబంధించిన జవాబులు కొన్ని సాధ్యమైనవి విజయం పొందాలని ప్రతి స్త్రీ దీన్ని పూర్తిచేయగలదు. కుల సమస్య, సాంఘిక లేక ఆర్థికపరమైన స్థాయి, పూర్వీకుల నుండి వచ్చు కట్టుబాటులు లేక పరిస్థితులు..... (అలాగు అనేకమైనవి).
- నీ జీవితంలో ఏ ఆటంకములను విడిచిపెట్టవలెనని ఆశించుచున్నావు?

**సవాలు :**

ఈ సమస్యను గురించి ప్రార్థించుటకు కొంత సమయాన్ని తీసుకుందాం (వ్యక్తిగతంగాను, ఇద్దరిద్దరిగా లేక గ్రూపుగాను అనుకూలించిన రీతిగా నాయకునిగా నీవు నడిపించుము. మరియు ఈ సమస్యలు చెప్పుటకు చాల లోతైనవి గనుక ఇవి ఒక్క సమావేశములో తెలియజేయుటకు కష్టమని గుర్తించుము. ప్రతి సమయములో నీవు అన్నిటికి సమాధానము చెప్పనవసరము లేదు, దేవుడు ప్రతి దాని నుండి విడిపించుటకు నమ్మదగిన వాడని గ్రహించి నమ్మునట్లు ప్రోత్సహించుము.

యోహాను 4:39 *"నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటను బట్టి ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి"* అని చెప్పబడినది.

వెలివేయబడిన స్త్రీ పట్టణమునకే ఒక హీరోగా మారినది. తనకు తానుగా ఆ స్త్రీని యేసు సమాధాన పరచుకొనెను. ఆ పట్టణములో ఉన్న వారినందరిని దేవుడు ఆమె ద్వారా సమాధానపరచటానికి ఉపయోగించుకొన్నారు.

**లోతుగా వెళ్ళుట :** ఇంకా నీ జీవితములో ఎవరూ దేవునితో సమాధానపడవలసి యున్నారని వినియున్నావు?

పట్టిక సిద్ధం చేసి చేసి వారి కొరకు ప్రార్థన చేయుము, తద్వారా ఎప్పుడైతే వారు యేసును గూర్చి వింటారో అప్పుడు వారు సమరయ స్త్రీ వలె స్పందించుదురు.

1.

2.

3.

# పాఠము - 7

# జీవించుటకు శక్తినిచ్చు మన యేసు

మగ్దలేన సినిమా నుండి క్లిప్‌ను చూడండి : అవమానముల నుండి విడుదల (3వ అధ్యాయము యేసు పుట్టుక 1:40 ని॥లు)

**తెలుసుకో :**

*"ఆరవ నెలలో గబ్రియేలును దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి దయా ప్రాప్తులారా నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను".*

*"ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి ఈ శుభవచన మేమిటో అని ఆలోచించుకొనుచుండగా దూత మరియా, భయపడకుము; దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అని పేరు పెట్టుదురు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదై యుండునని ఆమెతో చెప్పెను".*

*"అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననే; యిదేలాగు జరుగునని"*

*"దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీ మిదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. మరియు నీ బంధువురాలు ఎలీసబెతు కూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించి యున్నది; గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవమాసము; దేవుడు చెప్పిన యేసు మాటయైనను నిరర్ధకము కానేరదని ఆమెతో చెప్పెను. అందుకు మరియ ఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమె యొద్ద నుండి వెళ్లెను"* (లూకా 1:26-38).

మరియ తన పని కొరకు వెళ్ళుచుండగా ఆమెను గాబ్రియేలు దూత దర్శించునప్పుడు ఆమె ఒక బిడ్డను పొందబోవుచున్నదని ఆమెతో చెప్పెను. ఒక మనుష్యునితో కలయిక లేకుండా బిడ్డను పొందటం అసాధ్యమని మనకందరికి తెలుసు. ఈ ప్రశ్న గాబ్రియేలుతో మరియ చెప్పునప్పుడు, "దేవునికి అసాధ్యమైనదని ఏదీ లేదు" అని గాబ్రియేలు సమాధానం చెప్పెను.

"పరిశుద్ధాత్మ నీ మీదకు వచ్చును. సర్వోన్నతుడైన శక్తి నిన్ను కమ్ముకొనును, అని జరుగబోవు వాటిన్ననిటిని గాబ్రియేలు మరియతో చెప్పెను".

- గాబ్రియేలు సందేశము వినిన మరియ ఏ విషయములను గురించి ఆలోచించుచున్నది?
- ఒక వేళ మరియ అనేక విషయాలను గురించి ఆలోచించుచుండగా ఆమె యొక్క ముఖ్యమైన స్పందన ఏమిటి?
- నీవు ఎలా స్పందించగలనని అనుకొనుచున్నావు?

**నీకు తెలుసా :**

యోసేపునకు ప్రధానము చేయబడిన మరియ యొక్క సాంప్రదాయములో వివాహము ఎంత బలమైనదో ప్రధానము కూడా అటువంటిదే. మరియ చట్టపరంగా యోసేపునకు భార్య, అయినప్పటికి తాను తన కుటుంబముతోనే జీవించుచున్నది. ఒక వేళ మరియ అపనమ్మకస్థురాలైతే వ్యభిచారము పట్టబడిన స్త్రీ వలె ఆమెను చంపుటకు లేక అవమానానికి సిగ్గుకై పట్టణంలో నుండి బలవంతముగా పంపివేయడానికి యోసేపునకు అధికారము కలదు. మరియ యొక్క గర్భము వారిద్దరికి ఒక పెద్ద విషమ పరీక్ష. ఆమె ఎదుర్కొనిన పరిణామముల వెలుగులో ప్రత్యేకమైన విశ్వాసమునకు చూపించాల్సిన విధేయత ఆమె యొక్క తీర్మానించుకొన్నది.

**జీవించు :**

ఒక సందర్భములో, మానవ నియములలో అసాధ్యమైన పనిని చేయుటకు దేవుడు మరియ యొక్క జీవితమును ఏర్పరుచుకున్నాడు. కాని "దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదని" గాబ్రియేలు దూత చెప్పెను. మరియను అడిగినట్లుగా మరి ఎవ్వరిని దైవ కుమారునిని మోయుటకు కోరియుండలేదు. ఏది ఏమైన అసాధ్యమైన దానిని చేయుటకు దేవుని వలన అడుగబడినాము, మరియు ప్రతి దినము యేసును నమ్మకముగా వెంబడించుటయైయున్నది. కొందరు చెప్పినట్లుగా క్రైస్తవ జీవితము కష్టకరమైనది కాదు. ఇది అసాధ్యమైనది క్రైస్తవుడుగా జీవించటానికి కొన్ని విధానములను ఈ క్రింది వచనములను వివరించును.

మత్తయి 16:24 *"అప్పుడు యేసు తన శిష్యులను చూసి - ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను"* అని చెప్పబడింది.

యాకోబు 1:26 *"ఎవడైనను నోటికి కళ్లెము పెట్టుకొనక తన హృదయమును మోసపరచుకొనుచు భక్తిగలవాడనని అనుకొనిన*

*యెడల వాని భక్తి వ్యర్థము"* అని చెప్పుచున్నది.

మత్తయి 5:48 *"నీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు"*

- పైన తెలిపిన వచనములలో దేవుడు మనలను ఏమి చేయాలని అడుగుచున్నారు?
  - ఉపేక్షించుకొనుట
  - ఇతరులతో మాట్లాడునప్పుడు పరిపూర్ణ ఆధీనంలో ఉండి మాట్లాడుట.
  - పరిపూర్ణుడుగా ఉండుట.
- ఈ ఆజ్ఞలను మోయుటకు నిన్ను నీవు ఎలా బేరీజు వేసికొందువు?

ఈ యొక్క ఆజ్ఞలను మన స్వంత శక్తితో అనుసరించుట అసాధ్యము. కాని యేసును శక్తితో వెంబడించాలని దేవుడు కోరడం లేదు. క్రైస్తవ జీవితం అద్భుతకరమైన జీవితం. మరియు దీనిలో జీవించడానికి పరిశుద్ధాత్మ శక్తి ద్వారా క్రీస్తు మాత్రమే నిన్ను జీవింపజేయును.

క్రైస్తవ జీవితమును జీవించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనలను ఎలా బలపరచునో చూద్ధాము.

⋆ 3 రకములైన ప్రజలు ఉన్నారని బైబిల్ తెలియజేయుచున్నది.

1. **ప్రకృతి సంబంధమైన మనుష్యుడు** యేసుక్రీస్తును తన జీవితములోనికి అంగీకరించని వానిగా వివరించబడింది. 1కొరింథీ 2:14 *"ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి వానికి వెర్రితనముగా ఉన్నవి అవి ఆత్మానుభవము చేతనే వివేచింపబడును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు".* కొన్ని మాటల్లో చెప్పవలెనంటే వీరు **భయం, నేర భావం, చింత, అవిధేయత** కలిగి జీవించుదురు.
2. **ఆత్మ సంబంధమైన మనుష్యుడు** పరిశుద్ధాత్మ శక్తి ద్వారా శక్తి పొంది నడిపించబడుచున్న వాడని వివరించబడుచున్నది. 1కొరింథీ 2:15లో చెప్పినట్లుగా ఆత్మ సంబంధియైన వాడు అన్నిటిని వివేచించునుక గాని అతడెవని చేతనైనను వివేచింపబడడు. కొన్ని మాటల్లో చెప్పవలెనంటే ఆత్మ సంబంధియైన వాడు **నమ్మకము, విధేయత, శాంతి, క్షమాపణ మరియు ప్రేమ** కలిగి జీవించును.
3. **శరీర సంబంధమైన మనుష్యుడు** యేసుక్రీస్తును ఆమె / అతని జీవితములోనికి అంగీకరించి తన సొంత శక్తితో యేసును వెంబడించవలెనని ఉద్దేశ్యముతో ఉండునని వివరించబడింది. 1 కొరింథీ 3:1లో సహోదరులారా! ఆత్మ సంబంధమైన మనుష్యులతో మాట్లాడునట్లు నేను మీతో మాట్లాడలేకపోతిని. శరీర సంబంధులైన మనుష్యులె అనియు, క్రీస్తు నందు పసిబిడ్డలే అనియు, మీతో మాట్లాడవలసి వచ్చెను. శరీర సంబంధమైన వ్యక్తి ఎల్లప్పుడూ **నిరాశ, ఓటమి, స్వనీతి, అభివృద్ధికి కొంత ఆశ, ఎగుడు దిగుడు ఆత్మీయ జీవితమును** అనుభవించుచూ జీవించుచుండును.

- ప్రస్తుతము నీ జీవితములో మూడు రకములైన ప్రజల గుణగణాలలో ఏవి శ్రేష్ఠమైనది?
- ఏ వ్యక్తి జీవితం వలె కోరుకొందువు?

ఎక్కువ మంది పరిశుద్ధాత్మ చేత నడిపించబడవలెనని ఆశపడుదువు. ఆత్మతో నింపబడిన జీవితాన్ని ఎలా జీవించగలమో మనం చూద్దాం.

దేవుడు 3 విధములైన వ్యక్తులుగా స్పష్టముగా బైబిలులో చూడగలుగుచున్నాము. తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడు. క్రీస్తును వెంబడించవలెనని వారికి దేవుడు పరిశుద్ధాత్మ శక్తి అనుగ్రహించుచున్నాడు. అయినను తమ జీవితములోనికి అంగీకరించిన వారందరికి పరిశుద్ధాత్మ దేవుడు వారిలో జీవించుచున్నాడు. మనం దేవుని శక్తిని నింపుము అని అడగనంత వరకు ఆయన ఆ కార్యాన్ని చేయడు. విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మతో నింపబడుటకు మనం తీర్మానము చేయవలెను. ఆత్మ సంబంధమైన మనుష్యునికి శరీర సంబంధమైన మనుష్యునికి ఉన్న వ్యత్యాసము ఇదియే. ఆత్మతో నింపబడెవలెనని మనకు బైబిల్ ఆజ్ఞాపించుచున్నది.

*"మరియు మధ్యముతో మత్తులై ఉండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మ పూర్ణులై యుండుడి"* (ఎఫెస్సీ 5:18). అని చెప్పుచున్నది. ఆయన ఆజ్ఞాయిచ్చి యున్నాడు గనుక ఇది మన కొరకు దేవుని చిత్తము.

1 యోహాను 5:14,15 *"ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారంగా మనమేదడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మనమాయనను వేడుకొనునది మనకు కలిగినవని ఎరుగుదుము"* అని చెప్పుచున్నది.

విశ్వాసముతో మరియ దేవుని నమ్ముట ద్వారా తన స్థితితో స్పదించుట జరిగింది. మనము కూడా దేవుడు అడిగిన వాటిని చేయుటకు విశ్వాసముతో దేవున్ని నమ్మి ముందుకు సాగవలెను.

- కావున మనం ఎలా పరిశుద్ధాత్మతో నింపగలము?
    - నింపుము అని దేవున్ని అడగాలి.
    - మనం నింపబడినాము అని నమ్మాలి.

**చెప్పుట :**

**సవాలు :** నీ జీవితమును పరిశుద్ధాత్మ దేవుడు నడిపించునట్లుగా ఆయనను అడిగి ఈ వారములో ప్రతి దినము ప్రారంభించుము.

**నాకు ఎక్కువ చెప్పుము**

**⋆ ఆత్మీయ ఊపిరి**

ఆత్మీయ ఊపిరి అనేది నిమిష నిమిషమునకు పరిశుద్ధాత్మ మీద ఆధారపడి జీవించునట్లు సహాయపడి ఒక శక్తివంతమైన మాటల రూపము.

ఊపిరి విడచుట : నీవు గ్రహించిన పాపమును వెంటనే ఒప్పుకొనుము దేవున్ని అడిగి సమాధానపడి ఆయన క్షమించునందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుట.

ఊపిరి పీల్చుట : క్రీస్తుకు నీ జీవితాన్ని అప్పగించుకొనుము, విశ్వాసముతో ఆయన శక్తిని, సన్నిధిని నింపుమని ఆయనపై ఆనుకొనుట.

ఈ వారములో నీవు పరిశుద్ధాత్మ గురించి ఏమి నేర్చుకుంటివో కనీసం ఒక వ్యక్తితోనైన పంచుకొనుము.

**లోతుగా వెళ్ళుట :** ఈ క్రింద తెలుపబడిన వాక్య భాగములను చదివి నీ జీవితములో పరిశుద్ధాత్ముడు ఎలా పనిచేయునో నీవు నేర్చుకుందువు.

గలతీ 5:16–26, రోమా 5:1 మరియు 8:1; ఎఫెస్సీ 5:18 మరియు బిల్‌బ్రైట్ గారిచే వ్రాయబడిన ఆత్మ పూర్ణమనెడి జీవితమును గూర్చి మీరు కనుగొన్నారా? పుస్తకమును చదువుము ఐ.సి.సి.సి. నుండి పొందవచ్చును. లేక http. www. greatcom.org/ english/spirit.htm.

ఆత్మ పూర్ణమనెడి జీవితమును గూర్చి మీరు కనుగొన్నారా? written by Bill bright 1966-2008 Campus Crusade for Christ, Inc, and Bright Media Foundation, Inc. All rights reserved. Published by Campus Crusade for Christ, 375 Highway 74 South, Suite Peachtree City, GA 30269. www.campuscrusade.com

## పాఠము – 8

# మన వేడుక యేసు

ఉల్లాసము పొందండి!! ఈ తరగతి ప్రత్యేకముగా మీరు స్పందించడానికి, ఆనందించడానికి మరియు సవాలు కొరకైన సమయం. మీకు కలిగిన సమయంలో దేవుడు జరిగించిన దానికి పండుగ చేసుకొనుటకైన దర్శనమై ఉన్నది. అవమానములో నుండి విడుదల : మగ్దలేనే సినిమా చూచుటకు మీరు అనేక మంది స్త్రీలను వారి ద్వారా అనేకులు గ్రూపులల్లోనికి వచ్చు లాగున చేయుట. సినిమా చూచిన తరువాత వారి చిన్న గ్రూపులను నడిపించుటకు బైబిలు పఠన గైడ్‌ను ఉపయోగించమని సలహా ఇవ్వండి. తరగతిని నడిపించుటకు మరియు ప్రధానాంశముగా సలహా ఈక్రింద విధముగా ఇవ్వబడినవి. మీ బృందము యొక్క అవసరాలు తీర్చుకొనుటకు మీరు స్వేచ్ఛగా మార్పు చేసుకొనుటకు అడుగవచ్చును.

1. ప్రార్ధనతో ప్రారంభించుము, గత 8 వారములు పఠనముల బట్టి దేవునికి కృతజ్ఞతలు చెప్పుము.
2. పంచుకొనుట / స్పందన కొరకు సమయము. ఈ సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకొనుటకు క్రింద కొన్ని ప్రశ్నలు ఇవ్వబడినవి.
   - ఈ పఠనము గూర్చి మీరు ఏమి తలంచుచున్నారు?
   - మనం కలిసియున్న సమయములో నీవు నేర్చుకున్న అర్ధవంతమైన విషయం ఏమిటి?
   - నీ సమయం కొరకైన గట్టి సవాలు/ క్లిష్టమైనది ఏది?
   - ఈ పఠనంలో యేసు నీ యొక్క దృష్టిని మార్చియున్నాడా? అయితే ఎలా?
   - ఆయన గూర్చి నీవు కలసి పఠించిన సమయములో యేసు నిన్ను ముట్టినటువంటి క్లుప్త కథను చెప్పగలవు?
3. మనందరం కలిసి కొంత సమయాన్ని దేవుడు మన జీవితాలో చేసిన వాటి కొరకై ఆయనను స్తుతించి ప్రార్ధన చేయుదము. గ్రూపులోని సభ్యులకు ఉన్న ప్రార్ధనావసరాలను కూడా చేర్చి ప్రార్ధన చేయుము.
4. సవాలు చేసే సమయము. నీవు యిష్టపడితే, నీవు గ్రూపులోని స్త్రీలను సవాలు చేయుటకు ఉపయోగపడు ఈ క్రింద "నమూన" ఈ క్రింద ఇవ్వబడినది. ఇది వాస్తవముగా విశ్వాసముతో అడుగు వేయుటకు, సినిమాను ఇతరులతో పంచుకొనుటకు మరియు చిన్న గ్రూపులను వారు సొంతగా నడుపుటకు సహాయపడే శక్తివంతమైన ఒక పని ముట్టుగా ఉన్నది. వాటిని పఠించుట ద్వారా నీకు ఎంత అర్ధభరితముగా ఉన్నవో మరియు నడిపించుటలో నీవు ఎంత అభివృద్ధి చెందినావో ఆ ఫలితాలను వారిని తెలుసుకొననిమ్ము.

   బావి దగ్గర సమరయ స్త్రీ కథ మీకు గుర్తుందా? యేసు యొక్క మాటల చేత కదలించబడి మార్పు చెందింది. పట్నంలోనికి ఆమె పరుగెత్తుకొని వెళ్ళి ఆమె యేసు గూర్చి  మాట్లాడింది, దాని ఫలితంగా ఆ పట్నంలో ఉన్న అనేక మంది ఆమె సాక్ష్యమును బట్టి క్రీస్తు యందు విశ్వాసముంచారు. యేసు ఆయన శిష్యులకు గొప్ప ఆజ్ఞ అనగానేమో ఇచ్చాడు. మత్తయి 28:19-20 "కాబట్టి *మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచూ నేను మీకు  యేయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని చెప్పెను".*

   ఈ దినాల్లో క్రీస్తును వెంబడించు వారి కొరకు ఇది ఆజ్ఞయు మరియు సవాలునై యున్నది. అవమానముల నుండి విడుదల : మగ్దలేనా సినిమాను చూసి ప్రయోజనము పొందినవారు బైబిలు స్టడీలో వాటిని పంచుకొనిన వారి పేర్లు పట్టికను సిద్ధపర్చుము. దేవుడు ఆయన యొక్క సత్యముతో తట్టుచున్న విధానమును బట్టి అనేక మందికి ఈ సినిమా అనే పని ముట్టును ఉపయోగించి వారిని కూడా దీనిలో చేర్చుము. ఈ దినమున డి.వి.డి.ని తీసుకొనుటకు ఈ స్త్రీలందరును పిలచుచున్నాను. మరియు మీ ద్వారా అనేక మంది దీనిని చూచుటకు ఆహ్వానించుచున్నాము. నీవు డి.వి.డిని చూపించిన తరువాత 8 వారములు ఇదే రీతిగా బైబిలు పఠనమును కూడా నడిపించుటకు ప్రార్ధనా పూర్వకముగా సిద్ధపడవలసినదిగా కూడా కోరుచున్నాను. ఏ రీతిలో నైనా నేను మీకు అందుబాటులో ఉండగలను. మీలో కొందరు గ్రూపులన్నిటిలో సహాయము చేయుటకు ఇష్టపడుచుండవచ్చును. నీ కొరకు విశ్వాసముతో కూడిన అడుగు ఎలా ఉంటుందో తలంచి ప్రార్ధన చేయుము.
5. అతిధ్యమిచ్చు నాయకునిగా వేరొక అవకాశం మీ కొరకు ఏమనగా వేరొక అతిథికి మగ్దలేన సినిమాను చూపించుము, కాని నీ గ్రూపు నందు ఉన్న ప్రతి స్త్రీని వారి యొక్క స్నేహితులను కనీసం ఒకరు ఎవరైతే మగ్దలేన చూచుట ద్వారా ప్రయోజనం పొందియున్నారో వారిని ఆహ్వానించటానికి ప్రోత్సాహించాలి. సినిమా చూచిన తరువాత "మగ్ధలేన టు డే" అనే వెబ్‌సైట్ (www.magdalenetoday.com/files/discussion%20Questions.pdf) నుండి చర్చించుటకు ప్రశ్నలను పొందవచ్చును. నీవు

చేయునప్పుడు ప్రతి స్త్రీ తాను సొంతగా 8 వారములు బైబిలు పఠనమును ప్రారంభించుటకు సవాలు చేయుము. ఒకరినొకరిగా లేక ఇతరులు వారితో చేయుట ద్వారా ఇది జరుగును.

6. ముగింపు ప్రార్థన.
7. ఉల్లాసించుట మరియు సంతోషముతో భోజనాలతో సమయాన్ని ముగించండి.

## అనుబంధము

# చిన్న గ్రూపును నడిపించుటకు చిట్కాలు

చిన్న గ్రూపులను నడిపించుట నుండి సంగ్రహించబడినది : The Unlimate Road Trip, Second Addition, Copyright 2005, Cru Press, Campus Crussade for Christ, Inc, orlando, FL. Excerpt taken with permission from The Unlimate Roadtrip, c 2008 Crupress. Available at Crupress.com

**9వ అధ్యాయము** *Maneuvaring the Potholes*

మార్గములో ప్రయాణించునప్పుడు జరిగే విధంగా అలాగే ప్రతి చిన్న గ్రూపు నందు ఊహించనటువంటి సమస్యలు మార్గము తెలియనటువంటి స్థితి సంభవించును. అక్కడ ఒక మరణకరమైన ప్రశ్న ఉండును. "దేవుని యొక్క సార్వభౌమాధికారునకు, మానవుని చిత్తమునకు మధ్య ఉన్న సంబంధము ఏమి?" లేక మాట్లాడుచునే ఉండి ఒక వ్యక్తిని అనుభవించి ఉండవచ్చు; ఉద్దేశించిన స్థాయికి రాలేని వ్యక్తి (స్థాయికి మించివాడు) లేక వితండ వాదం చెప్పేవారు, ఒక వేళ నీవు ఎవరినైనా ప్రేమిస్తే వివాహమునకు ఉందే లైంగిక సంయోగానికి బైబిలు వ్యతిరేకముగా ఉన్నది.

ఒక చిన్న గ్రూపు యొక్క చర్చ పెద్ద పెద్ద శబ్దములు ఉంటే అది అంధహీనంగా ఉండును. ఒక గ్రూపును నడుపుటకు ఎందుకు నిర్ణయించు కున్నానని నీకు ఆశ్చర్యం కలిగించును. ఇలాంటి ఎదురుచూడని విషయాలు ఊహించని పరిణామాలను మరియు సిద్ధపాటులో లేని ఆశ్చర్యములకు నాయకులు ఇబ్బందిగా ఉండును. చిన్న గ్రూపులో వచ్చు సహజమైన సమస్యలను ఈ అధ్యాయము పరిశీలించును. ఇంతకుముందే ఇలాంటి సమస్యలను నీవు ఎదుర్కొని ఉండవచ్చు. లేక సంభవించవచ్చు, నీవు సమీపంలో ఎదుర్కొని ఉండవచ్చు.

## చర్చించుటకు అతి ప్రాముఖ్యమైన 10 సమస్యలు.

**1. నిశ్శబ్దం**

*"నేను ప్రశ్నను అడిగిన తరువాత నా గ్రూపు మొత్తం నిశ్శబ్దంగా ఉండును. దీనిలోని వారు నిశ్శబ్దంగా ఉండుటకు తీర్మానము చేసుకున్నట్లే".*

- ప్రశ్న ఒక వేళ మంచిదైతే అడగండి. ఆలోచించుటకు ప్రజలకు సమయం అవసరం. కొంత అభ్యాసము తరువాత మీ గ్రూపును తెలుసుకొనుటకు ప్రయత్నించండి, ఎందుకంటే ప్రశ్న వారికి అర్థమయ్యింది లేక వారు దాన్ని గురించి ఆలోచించుచున్నారా అనేది నీవు తెలుసుకొనదానికి ఇది తేలికగా ఉంటుంది. ఒక వేళ చెప్పని యెడల, నేను అడుగుచున్నది మీకు అర్థమవుచున్నదా? అని అడుగును.
- ఒక వేళ ప్రశ్న సరిగా లేనిచో లేక ఇది ముఖ్యమైన విషయాన్ని ప్రక్కదారి పట్టే విధంగా ఉంటే, ప్రశ్నను వేరే విధంగా మరలా అడుగుము. ఉదా : *"క్షమించడానికి ఎవరు సమస్యగా ఉన్నారు"?* అని మీరు అడిగినప్పుడు గ్రూపంతయూ నిశ్శబ్దంతో ఉంటే, వారు ప్రశ్నను అర్థం చేసుకున్నారా లేక భయపడుతున్నారా, వారు దాన్ని గూర్చి ఆలోచించుచున్నారా లేదో అని నీవు నిశ్చయించుకొనలేవు. నీవు వేరే ప్రశ్నను ఈ విధంగా అడుగుము. "మీలో ఎవరైన ఎవరి మీద నైనా ద్వేషం పెంచుకున్నారా ఎవరైనా దానికి ఉదాహరణగా చెప్పగలరా? యేవైతే "అవును" లేక "కాదు" అనే సమాధానాన్ని తేలిగ్గా చెప్పు వాటిని బహిరంగ ప్రశ్నలుగా ఉపయోగించుటను గుర్తించుకొనుము. బహిరంగముగా మాటలాడటానికి "అవును" లేక "కాదు" ప్రశ్నలు చర్చను మరియు నిశ్శబ్దన్ని క్రమములో పెట్టుము.
- నీవు ఏది చేసినను నిశ్శబ్ధమును మాటలతో నింపరాదు. కాని నిశ్శబ్ధమును పూర్తిచేయుటకు మాటలను చెప్పుటను అధికం చేయవలెను.
- ఇది చాలా మంచిది, ముఖ్యమైనది కూడా, పంచుకోవడానికి మరియు ఎదుర్కొనడానికి సిద్ధపడుము. ప్రశ్న గురించి ఆలోచించుటకు కొన్ని సమయాల్లో నిశ్శబ్ధము అవసరమైనది. ఒక వేళ నీవు త్వరగా దాటి ముందుకు వెళ్ళితే, వారి స్వంత ఆలోచన చేసేదానికంటే నీవు చెప్పు దానిని వినుటకు చూచెదరు.
- క్లుప్తమైన మాటలలో వారిని ప్రోత్సహించాలి. మాట్లాడిన ప్రతి వ్యక్తిని గుర్తించి మరియు ఈ విధంగా గౌరవించాలి. "మీ మంచి ఆలోచన ఇచ్చిన దానికై వందనాలు".సరైన రీతిగా స్పందించిన వాటికై "చాలా చక్కని దృష్టి" లేక "మంచి ఆలోచన" అని నీ యొక్క అంగీకారాన్ని తెలపాలి. తీర్పు తీర్చరాదు.
- ఎప్పుడైతే ప్రజలు క్రొత్త ఉపాయములు ఆలోచించునప్పుడు, అనుభవాలు పంచుకొన్నప్పుడు, లేక ప్రశ్నలు అడిగినప్పుడు అభినందించటం చేయాలి.

• ఏదైన ఉద్దేశం చెప్పాలనుకొను వారిని పేరు పెట్టి వ్యక్తిగతంగా పిలవాలి.

**2. తప్పు సమాధానాలు :** "ఎవరైనా తప్పు సమాధానం చెప్పినప్పుడు నాకు పెద్ద సమస్య ఏర్పడుతుంది. అప్పుడు అసహ్యమైన నవ్వుతో హ... అరె... అమ్... అని వెళ్ళిపోతాను.

• చక్కగా పరిశీలించుము. ఒక వేళ అది తప్పు జవాబు అయితే లేక నీతో ఏదో ఒక కోణంలో వ్యత్యాసం అయితేనే వాటిని నిర్ణయించుము.

• దయ మరియు మర్యాదతో ఉండుము. తొందర పడవద్దు.

• ప్రశ్నను తిరిగి ఎవరినైన అడుగుము లేక గ్రూపంతటిని అడుగుము. "మీలో ఎవరికైనా వేరే దృక్పథం ఉన్నది లేక ఏదైన కలపవలెను"? అని చెప్పుము. గ్రూపును పాసేజ్ వైపునకు మళ్ళించి దానిలో ఉన్న సత్యాన్ని కనుగొనడానికి ప్రశ్నల ద్వారా వారిని నడిపించుము.

• ఒక వేళ ఆప్‌దవాల్ సమాధానం చెప్పినప్పుడు ఇలా చెప్పండి."అది చాల మంచి ఆలోచన, నీవె ఎలా ముగింపునకు వచ్చితివి"? మృధువుగా సత్యంలోనికి నడుపుము.

**గమనిక :** గ్రూపు నుండి మంచి సమాధానం పొందనప్పుడు సమయాన్ని బట్టి క్లుప్తంగా సమాధానం చెప్పుము. "అలా నీవు ఎందుకు ఆలోచించుచున్నావో నాకు తెలుసు. కాని" ఉదా : ఒకతను బైబిలంతా తప్పులున్నాయి అని చెప్పినపుడు మనం దీనిని వదిలి వేరొక ప్రశ్నకు తెలియకుండా వెళ్ళకూడదు.

• ఒక గ్రూపులో ఉన్నప్పుడు జ్ఞానమును తప్పులను సరిచేయుటకు ఉపయోగించుము. గ్రూపులో అలాంటి చర్చను నిరోధించుట మంచిది. ఉదా : తప్పైయిన విషయాన్ని ఈ విధంగా చెప్పవచ్చు. "తమకు తానే సహాయపడే వారికి దేవుడు సహాయము చేస్తాడు". ఇది గ్రూపు చేత సరిచేయవచ్చును. చర్చ ముందుకు వెళ్ళుటకు ఈ విధమైన వాటిని తప్పుగా అర్ధం చేసుకొనకుండా గ్రూపులోని ప్రతి ఒక్కరికి మంచిది.

• ఏమైనప్పటికి, ఈ విధమైన స్పందనకు జాగ్రత్త పడుము. "బైబిలు స్వలింగ సంపార్కాన్ని నిషేధించలేదు. వాస్తవానికి దావీదు స్వలింగ సంపర్కుడు అని బైబిలు స్కాలర్స్ అనుకుంటారు". దీన్ని సాధ్యపరచటానికి "స్వలింగ సంపర్కులు గురించి బైబిల్లో ఏ భాగము చదివారు?" (నిశ్శబ్దంగా ఎదురుచూడు) ఆ విషయాన్ని అన్వేషించుము, కాని నీవు ఆ భాగమును చదివినట్లయితే నీవు వేరే రీతిగా ముగింపుకు వస్తావు. నీకు ఇవ్వడానికి నా దగ్గర కొంచెం సమాచారం ఉంది". అప్పుడు ఆ వ్యక్తి ఒంటరిగా కలువుము.

• నీవు ముగింపునకు వచ్చునప్పుడు తగినటువంటి జవాబులు లేనిచో వాటిని చేర్చవద్దు.

**3. దృష్టిని మరల్చే ఘటనలు :**

*"ప్రతి వారం గ్రూపులో కొన్ని అవాంతరాలు వచ్చును. సహజంగా ఫోన్స్, కొందరు తలను క్రిందకు వేలాడబెట్టుట, లేక టి.వి.ని చూడటానికి త్వరగా ఆశపడుట".*

• ఎవరైనప్పటికి ఎక్కడ కలుసుకున్ననూ వారి ఫోన్స్ సమాధానాలు అందుకునే విధంగా ఉంచుకొనవలెను లేక వారి ఫోన్స్‌ను దూరంగా పెట్టుకొనవలెనని చెప్పవలెను.

• ఒక వేళ అన్ని ఫెయిల్ అయిన పక్షంలో, తక్కువ అవాంతరాలు ఉన్న స్థలాన్ని ఎంచుకొనవలెను.

• గ్రూపునకు క్రమముగా ఇబ్బందులు ఎదురైతే గ్రూపు సమయాన్ని తగ్గించుకొనుము.

హెచ్చరిక : గ్రూపు సమయాన్ని మార్చుకునే అవసరం ఉంటేనే అలా చేయండి. కాని ప్రతి వారం ఎవరో ఒకరు ఏదో ఒక విషయం మీద వచ్చునప్పుడు మార్చడానికి ప్రారంభించవద్దు. ఏ సమయంలో ఎప్పుడూ త్వరగా రావలయునో మరియు వారి కొరకై గ్రూపు మార్పు చేయబడిదని ప్రతి వారు అనుకొనవలయును.

• ఎలాంటి ఒడుదుడుకులు వచ్చినను నీవు సహనం కొల్పోవద్దు. నీవు చిరాకుపడి, కోపగించుకొన్నట్లయితే నీ గ్రూపు అసౌకర్యానికి మరియు పాడవటానికి నీవే కారణమవుదువు.

• అవసరమైతే ద్వారమునకు ఒక గుర్తును పెట్టుము. సమస్యలన్నింటికి బాధ్యుడవై ఉండక తెలివిగా ప్రవర్తించుము. ఉదా : "వేద పఠనం" జరుగును.

• అనేది కాదు మనం తెలియచేయునది. *"వేద పఠనము సాయంత్రం 7-8 గంటలకు జరుపబడును. దీనికి అభ్యంతరం లేకుండా మీరు కలువవచ్చును".* అని చెప్పినప్పుడు చాలా చక్కగ జరుగుతుంది.

**4. కఠినమైన ప్రశ్నలు :**

*"శ్రమల కాలానికి ముందే క్రీస్తుని రాక ఉంటుంది అని ఒక రోజు ఒక స్త్రీ నన్ను అడిగింది. నేను ప్రకటన గ్రంథంలో చదివాను. నేను, బైబిలు పండితురాలను కాదని నన్ను అడిగింది".*

• నిజంగా మీ దగ్గర ప్రశ్నకు మంచి జవాబు లేకపోవచ్చు. కాని నేను దాన్ని చూస్తున్నానని చెప్పుము. ప్రభువులో పెద్దలైన

వారిని, నీయొక్క పాస్టరుగారు లేక మెంటర్, ఒక వేళ దానికి సంబంధించిన జవాబును బైబిలు పఠనపు యొక్క వనరులు నీకు నీవే తెలుసుకొనడానికి వారినడుగుము.

• ఎందుకు లేక ఏమి తెలుసుకోవాలో వారి నడుగుము. వారి ఒక వేళ దాని గూర్చి తెలుసుకోవాలనే ఆశ, ఎవరైతే ఇష్టముగా తెలుసుకొనవలెనని వుండి వుండరో దాన్ని గూర్చి ఎక్కువ గంటలు దానికి సమాధానములు వెదకుటలో ఉండనవసము లేదు.

• ఇది ఒక మంచి ప్రశ్న అయితే దానిని గ్రూపులోనికి తీసుకొని వచ్చి లోతుగా చర్చించండి. వారికి వారుగా పట్టణం చేసినచో మరి ఎక్కువగా తెలిసికొందురు. ఇలా ప్రారంభించటానికి కొన్ని పుస్తకాలు మీరు ఇవ్వవలసి ఉంటుంది.

**5. పాఠమును ముగించుటకు గ్రూపుకు ఉన్న అసౌకర్యం.**

*"నేను పాఠములోనికి వెళ్ళునంతలోనే గ్రూపులోని స్త్రీలందరూ మంచి సమయాన్ని కలిగి ఉందురు".* ఇలా కొన్ని కారణాల వల్ల జరుగును.

• మొదటిది గ్రూపులోని సభ్యులు మాట్లాడటం కోరుకుంటారు, మాట్లాడుట జోకులు చెప్పుకుంటూ పాఠములోనికి వెళ్ళలేని పరిస్థితి. రెండవది, లేక ప్రతి ప్రశ్నకు ఎక్కువ వివరణ చెప్పాలని గ్రూపు సభ్యులు కోరుకుంటారు. అలాంటి సమయములో అందరికీ నీవు సమయం ఇవ్వలేవు.

• నీ గ్రూపు సభ్యుల ప్రాథమిక సమస్య అందరూ ఎక్కువగా మాటలాడాలని అయితే, ప్రారంభం నుండే ఒక గైడ్ లైన్‌ను ఏర్పాటు చేయండి. ఎప్పుడైతే మీరు కలుసుకుందురో అప్పుడు ఒకరినొకరు మాటలాడుకోవటానికి, ఆడుకోవటానికి ఒకరు నొకరు తెలుసుకొనవడానికి దీనిని అవకాశముగా వినియోగించకొనవచ్చును. ఏది ఏమైనప్పటికి వారానికి మీరు కూడుకునే సమయం దేవుని గూర్చి ఆయన వాక్యం గూర్చి నేర్చుకోవడానికనే విషయం వివరించాలి. ఒక వేళ వారు దీని నుండి దూరంగా వెళ్ళారని అనుకుంటే *"సరే ఈ సమయంలో దేవున్ని గురించి ఆయన వాక్యం గురించి నేర్చుకుందాం అని ఆ పాఠంలోనికి వెళ్దాము"* అని చెప్పుము. ఒక వేళ గ్రూపు సభ్యులు అలవాటైన పక్షంలో ఐస్ బ్రేకర్స్‌తో జాగ్రత్తగా ఉండుము. ఒక దాని కొరకు నియమించబడిన సమయాన్ని గుర్తించి వారిని ముందుకు నడుపుచూ సమయాన్ని పోనియ్యవద్దు.

• ప్రతి ప్రశ్నకు ఎక్కువ సమయం ఇవ్వటమే ప్రాథమిక సమస్య అయితే నీకు నీవే ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించుము. నీ పాఠమునకు ఏది ముఖ్యమో నిర్ణయించుము. ప్రతి సెక్షన్‌కు ప్రత్యేక సమయాన్ని కేటాయించుము. ఉదా : పరిచయమునకు 10 ని॥లు, బైబిలు భాగమునకు 25 ని॥లు, 10ని॥లు. అన్వయాన్ని చర్చకు అనుకొండి. ఇది ఎప్పుడు నీవు ముందుకు వెళ్ళ వలెనో తెలుసుకొనుటకు సహాయపడును. "ఇది అంతయూ మంచిది, కాని మనం ముందుకు వెళ్ళాలి" అని చెప్పుటకు భయపడవద్దు. ముఖ్యమైన ప్రశ్నలకు ప్రథమ స్థానమిచ్చి వాటిపై ఎక్కువ సమయాన్ని కేటాయించండి. సమయం కొద్దిగా ఉన్నప్పుడు దేనిని విడిచిపెట్టాలో గుర్తించండి. ఎక్కువ మంది సమాధానాలు చెప్పుటకు సంక్షిప్త సమాధానాలను ప్రోత్సహించండి.

**గమనిక :** నీవు ముందుకు కదలనియ్యని చాలా మంచి ప్రయోజనకరమైన చర్చ ఉంటుంది. అలాంటి సందర్భంలో కొంచెం అటుఇటుగా ఉండుము. సరైన సమయములో ముగించుటకు నిర్ణయించుము. వచ్చే వారం మిగిలిన పాఠం కాని క్రొత్త పాఠం కాని ప్రారంభించుము.

**6. విరామం లేకుండా మాట్లాడువారు**

*"నేను దానియేలే వలె, కాని ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూనే ఉంటుంది.*

*వేరొ స్త్రీ ఏదో చెప్పాలని అనుకుంటుంది, దానియేలా అడ్డుపడుతుంది. లేక ఇది పింగ్ పాంగ్ ఆటలా వారు ఏదో మాట్లాడుతారు. ఆమె చెప్పబోతుంది. గ్రూపును ఆమె ఆధిపత్యం చేస్తుంది. ఒకసారి నేను చూచాను. ఆమె మాటలు తిరిగి రాని తూటాలలాగా మాట్లాడుతుంది".*

• నీ గ్రూపులోని ఇతర సభ్యులకు నేరుగా ప్రశ్నలు వేయుము. *"మీలో ఇంకా ఎవరైనా మాటాలాడే అవకాశం రాని వారు ఎవరైన ఉన్నారా?"*

• నీ కనుదృష్టి చెప్పుటకు ప్రోత్సహించబడుచుండగా, నీవు ఎక్కువగా మాటలాడే వ్యక్తి వద్ద కూర్చొని అతన్ని గమనించుము.

• ఇంకా ఇది సమస్యగానే ఉంటే, ఎక్కువ మాట్లాడేవారి సహకారంతో మాట్లాడని సభ్యులను గుర్తించుము. లేక జవాబులను తగ్గించమని మెల్లగా చెప్పుము. ఈలాంటి సంభాషణను ఎవరు ప్రోత్సహించరు. కాని అదుపులేని పరిస్థితిని ఒక వేళ నడిపితే గ్రూపులోని వారందరిని నీవు నొప్పించిన వాడవవుతావు.

**7. నిశ్శబ్దంగా ఉన్నవారు**

*"ట్రాసీతో నేను ఒంటరిగా ఉన్నప్పుడు ఆమె అతిగా మాట్లాడుతుండేది. అదే గ్రూపు లోనికి తీసుకుంటే ఒక మాట కూడ మాట్లాడం కష్టంగా ఉండేది'.* కాని చిన్న చిన్న ప్రశ్నలు కష్టం తరం కాని వాటిని బిడియస్తులను అడిగినట్లయితే వారు చక్కగా

*సమాధానం ఇవ్వగలుగుదురు".*

- ఉదా : "ట్రాసీ నీ యొక్క ఆలోచనలు బట్టి నేను చాలా ఆశక్తిగా ఉన్నాను. మనం ఏమి మాట్లాడుకొనుచున్నాము వాటిని బట్టి నీ ఆలోచనలు ఏమైయున్నవి"?
- ఎవరైతే మాట్లాడటానికి ఇష్టం చూపరో వారిని గమనించడానికి ఒక చోట కూర్చొనుము.
- భయపడేవారు స్పందించినప్పుడు వారిని ప్రోత్సహించుటకు మంచి సంబోధన ఇవ్వవలెను.

**8. దూరంగా ఉండేవారు.**

*"దీన్ని ఎలా చేసారో నాకు తెలియదు కాని మేము ప్రార్ధన గురించి మాట్లాడటం ఆపివేశాము. మరియు దీనికి ముందు హైస్కూల్లో మేము క్లబ్‌లో ఎలా కలిసి ఎలా చేశాము అనే వాటి గురించి మాట్లాడుకునేవారము. వీరికి ఆత్మ సంబంధమైన బహుమానం లేకుండా ఉన్నారనే భావన కలుగుతుంది".*

- అంగీకరించబడిన ఉద్దేశ్యమును ప్రభావితం చేసే విధంగా ధౌత్యమును ప్రదర్శించండి.
- చర్చ సరైన విధానంలో మంచి ప్రశ్నల్లో ఉపయోగించి తీసుకురావలయును.
- ఈ రీతిగా చెప్పుము. "ఇది చాలా యిష్టము గొలిపే అంశము, కాని ఈ రోజు దృష్టించే దానిపైనే మనం మాట్లాడుకుందాం. మనకు సమయం ఉన్నట్లయితే మరలా ఈ అంశమునకు వద్దాము". అనుభవమును పొందుచుండగా నీవు ఏ విధంగా ఎప్పుడూ మీ గ్రూపును అంశము నొద్దకు తీసుకు రాగలవో నేర్చుకుందువు.
- "మంచిది (ఈ రోజు యొక్క అంశము) ..." వాస్తవమైన ఈ అంశము నందు కొన్ని కలవని అంశాలను దూరంగా తీసివేసినప్పుడు హాస్యముగా చెప్పుము.

**9. అంగీకారం కానివి సంఘర్షణలు.**

*"వీరిద్దరు స్త్రీలు ఏ విషయాన్ని అంగీకరించరు, అవి మార్కెట్ సరుకులు కావచ్చు లేక యేసు సంపూర్ణ సువార్తను తెలియజేయు సువార్తలు కావచ్చు. పఠనము ముగింపులోగ వీరిద్దరు ఒకరినొకరు చంపుకుందురు".*

- ఒప్పందము కాని వానిని నిన్ను ఏలనియ్యకుము. నేర్చుకొనుటలో అవి సహాయదును.
- ఒక్క విషయంలో ఇద్దరు వ్యక్తులు అంగీకరించినట్లయితే రెండు ఉద్దేశముల గురించి మాటలాడుట ఉపయోగకరముగా ఉ ండేది. గ్రూపు సభ్యులు ఆలోచించుటకు పరస్పర విషయాలను ప్రోత్సహించుటకు వీలుగా ఉంటుంది. "ఇది మంచిది అంటే మీరిద్దరు ఆలోచించుచున్నారు. మీరిద్దరి ఆలోచనలను పరిశీలిద్దాం బైబిలు చెప్పిన దాని ప్రకారము దీన్ని క్లుప్తంగా మార్చుదాం" అని చెప్పండి.

**హెచ్చరిక :** అంగీకరించబడిన విషయాన్ని చర్చించడం అనేది దాని యొక్క అంశంపై ఆధారపడి ఉన్నది. ఉదా : ఫ్లాట్ ఫామ్‌పై ఇద్దరు ప్రజా పార్టీ వ్యక్తులు ఘర్షణ పడుతున్నప్పుడు నీవు వారి ఉద్దేశముల కొరకు లోతుగా వెళ్ళవు. ఎందుకనగా దేవుని వాక్య పఠనానికి అవి సహాయపడవు. వేరే వైపున ఇద్దరు వ్యక్తులు యాకోబు 2, మరియు రోమా 3 పైన అంగీకరింపబడక వ్యతిరేకించుకుంటున్నప్పుడు, గ్రూపు యొక్క ఉపయోగార్ధమై నీవు అన్వేషించుటకు ఇరు ప్రక్కల వారి యొద్దకు వెళ్ళెదవు. ఒప్పదం కాని పక్షంలో గ్రూపులో వారి గురించి మాట్లాడుదువు. *"బైబిలు పఠనము ముగిసిన తరువాత చర్చించడానికి మీ సభ్యులు ఇష్టపడుదురు. ఈ రోజు యొక్క పఠనము మనము దృష్టించి చూతుము"* అని చెప్పుము.

- వ్యక్తిగతమైన ప్రాముఖ్యతల కొరకు అంగీకరించకపోతే ముందుకు సాగటం చాలా మంచిది. "మనందరికి మన సొంత అభిప్రాయాలు దానిపై ఉండవచ్చును అని నేను భావించుచున్నాను". అని చెప్పి పాఠమును నడిపించుము.
- రెండు గ్రూపుల్లోని సభ్యులు ఎల్లప్పుడూ పోట్లాడుకొనినట్లయితే, ఇద్దరితోను నీవు మాట్లాడ అవసరము ఉంది. సమస్యలు అలా వచ్చి వెళ్ళిపోతాయని నీవు అనుకోవద్దని గుర్తుపెట్టుకొనుము.

**10. ప్రశ్నలకు జవాబు చెప్పునది నాయకుడు మాత్రమే.**

*"నేను ఏమి ఆలోచించుచున్నానో నా గ్రూపు సభ్యులు ఎల్లప్పుడూ నన్ను అడుగుదురు. నేను వారితో మాట్లాడటం మానేసి, వేరే విషయాలు మాట్లాడటానికి ఇష్టపడతాను".*

జవాబును వారికి చెప్పుట కంటే వారే దాన్ని కనుగొనటానికి సహాయపడుము. వారికి సహాయపడడానికి ప్రశ్నలు సంధించి సమస్యపైకి వారి దృష్టి మరల్చడానికి సహాయపడుము. ఎప్పుడైన కొంతమంది జవాబు చెప్పవలసినదిగా నిన్ను ప్రశ్నించునప్పుడు ఇక్కడ కొన్ని స్పందించే మార్గములు ఉన్నవి.

- గ్రూపులోని వ్యక్తికి ఒక ప్రత్యేక ప్రశ్నను ముఖాముఖిగా వేయాలి. *"జూడి, ఈ భాగములో పౌలు ప్రేమను గురించి ఏమి చెప్పుచున్నాడు"?*

• ఎవరైతే ప్రశ్నను అడిగారో వారిని అడుగుట. "అది చాలా మంచి ప్రశ్న, స్టీవ్ నీవు ఏమని తలంచుచున్నావు"?
• గ్రూపు అంతటి పైకి ప్రశ్నను పంపుట "ఇది చాలా మంచి ప్రశ్న మీరందరు ఏమని అనుకుంటున్నారు"?

**ముగింపు**

ప్రణాళిక మరియు సిద్ధపాటు ద్వారా చిన్న గ్రూపుల చర్చ నుండి మీరు ముగింపును కోరుకొనవచ్చును. మీ గ్రూపు సభ్యుల అవసరములను తెలుసుకొని కష్టపడవలెను. ఇది మీ చర్చను పదిలపర్చటానికి మరియు స్పందించటానికి సహాయపడును.

మంచి ప్రశ్నలు అడుగు కళను మరియు గ్రూపు అంతయు పాల్గొనునట్లు నేర్చుకొనే పనులకు ఉపయోగించుము. నీ యొక్క బలముతో దేవుని నమ్ముట నేర్చుకొనుము. సంతృప్తి పరచు ఒక మంచితనము ఎప్పుడూ సహాయపడును. దేనినైనా సరే పైకి తీసుకొచ్చేవారిగా ఉండాలి. నీవు నడిపించిన గ్రూపులో జరుగునటువంటి విషయాలను గొప్ప కధలుగా ఎక్కువ సమయమును కలిగి ఉండుము.

**ఆలోచించుటకు – చర్చ**

– నీకు ఉన్న అతి పెద్ద భయమును గురించి , నీవు గ్రూపును నడిపించునప్పుడు ఏమి జరిగినది వెళ్ళి చెప్పండి, ఒక వేళ అది సంభవిస్తే దానిని ఎలా ఎదుర్కొందువు?

– ఈ క్రింది విషయాలను ఎలా ఎదుర్కొందువు?

• నీవు ఇప్పుడు అడిగిన ప్రశ్నలు తెలివైనవా, కాని ఇది అర్థం చేసుకొనదగినది కాదు అని నీవు గ్రహించవలెను. నీవు చూస్తున్న ప్రతి చోట నీకు శూన్యం ఎదురు ఆహ్వానం పలుకుతుంది.
• వచ్చే వారంలో మిని–సిరీస్ ప్రత్యేకమైనదిగా ఆమె చూడాలని మీ గ్రూపులోనే ప్రతి స్త్రీ అడిగినప్పుడు ప్రతివారు దీనికి అంగీకరించనట్లయితే ఏమి జరుగును.
• క్షమాపణ గూర్చి నీవు పాఠము నడిపించుచున్నప్పుడు, నీ గ్రూప్‌లోని ఒక స్త్రీ ఏడ్వడటం ప్రారంభించింది.

**చివరి మాట**

సరే, నీవు ఈ అధ్యాయం పూర్తిగా చూచియున్నావు. నీ సమస్య వారితో కాదు. ఒక వేళ సమయాన్ని పాటించేవారు లేక ప్రజలు పైకి చూపించరు. నీవు అనేక సార్లు వారికి గుర్తుచేసినప్పటికి వారు గ్రహించరు. లేక కొన్ని వారముల తరువాత నీవు ఒక గమ్యానికి వచ్చినప్పుడు నీవు ఎక్కడ ఉండాలని ఆశించావో అక్కడ లేకపోవుట, ఏమి చేయాలో నీకు తోచనప్పుడు ప్రార్థించుము. ప్రేమలో నీ గ్రూపు సభ్యులందరినీ కట్టుమని మరియు దేవుడు నీకు జ్ఞానమిచ్చునట్లు అడుగుము. ఎదుగునట్లుగా ఆయన గొప్ప ఆకలిని పుట్టించునట్లు కూడా ప్రార్థించుము.

నీ గ్రూపులో ఉన్నవారి దగ్గర నుండి కొంత సమాచారం తీసుకోవటం మంచిదని అనుకుంటున్నాను. నీవు నీ పాస్టర్ మెంటర్ దగ్గర కొన్ని సలహాలు అడగవచ్చును. ఈ క్రింది ఇవ్వబడిన మాదిరికరమైన పత్రం ద్వారా సమాచారాన్ని పొందవచ్చును.

ఏమి జరిగినప్పటికి ఎక్కువ వ్యాకులత చెందవద్దు. ప్రతి గొప్ప గ్రూపులోను వాటి చర్చ యొక్క దుర్ఘటనలు ఉన్నవి.

**చిన్న గ్రూపుల యొక్క మాదిరి పరిశీలన.**

ఈ విధమైన పరిశీలన పాఠ్యాంశము యొక్క మధ్యలో తీసుకున్నచో సరిచేయుటకు వీలుకలుగును ఈ గ్రూపు సమయానికి దీనిని తీసుకొనవచ్చును.

– నేను చిన్న గ్రూపులోనికి రావడానికి ఎదురుచుచున్నాను. అవును/కాదు/కొన్ని సార్లు. ఎందుకు?

– ఈ సమయంలో నేను ప్రయోజనం పొందాను. అవును/కాదు/కొన్ని సార్లు. ఉదాహరణ?

– క్రింది వాటిని మేము చేయాలని నేను ఆశపడుచున్నాను.

– గ్రూపు జరుగుతున్నప్పుడు చర్చ్‌లో నేను ఒక భాగముగా ఉంటే బాగుండును అని అభిప్రాయపడుచున్నాను.
అవును/కాదు/ కొన్ని సార్లు. ఎందుకని?

– ఇతర సలహాలు లేక స్పందనలు.